

నాడు వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి కృష్ణాజిల్లాను ఎన్టీఆర్, కృష్ణాగా విభజించి పలు చిక్కుముడులు వేసింది. నేటి కూటమి ప్రభుత్వమైనా ఆ చిక్కుముడులను విప్పాలని ప్రజలు చాలారోజుల నుంచి కోరుకుంటున్నారు. కానీ, ఆ సమస్యలేమీ పట్టించుకోకుండా, జిల్లాలో మార్పులేమీ లేకుండా యథాతథంగా వదిలేయడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.
- విజయవాడ, ఆంధ్రజ్యోతి



నూజివీడులో నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

# వీడని చిక్కుముడి

**జిల్లాల మార్పుల్లో ఉమ్మడి కృష్ణా ఆశలపై నీళ్లు**

- గన్నవరం, పెనమలూరు, నూజివీడులో అసంతృప్తి
- మార్పులు చేర్పుల్లో స్థానం కల్పించకపోవడంపై ఆగ్రహం
- గ్రేటర్ విలీన గ్రామాలనూ దృష్టిలో పెట్టుకోలేదు..!
- నూజివీడులో న్యాయవాదుల నిరసన

### నూజివీడులో నిరసనలు

నూజివీడును ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి కాకుండా ఏలూరు జిల్లాలోనే కొనసాగించడంపై నూజివీడు నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం పలువురు న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఆ తర్వాత డాక్టర్లు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వరుస క్రమంలో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తమను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ఎప్పటినుంచో నూజివీడు ప్రజలు కోరుతున్నారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంలో తమ మనసులో మాట చెప్పారు. అధికారంలోకి వచ్చాక తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఇటీవల క్యాబినెట్ సబ్ కమిటీని నియమించటంతో తమ కల ఫలిస్తుందని భావించారు. తాజాగా తాత్కాలికంగా ఈ అంశాన్ని పక్కన పెట్టడంతో అసంతృప్తి రాజుకుంది.

### గన్నవరంలో పెల్లుబికిన అసంతృప్తి

గన్నవరం నియోజకవర్గ ప్రజలకు విజయవాడతో ఎక్కువ సంబంధాలు ఉంటాయి. విద్య, ఉపాధి, ఉద్యోగ తదితర లావాదేవీలు జరుగుతాయి. విజయవాడకు సమీపంలోని ప్రాంతం ఇది. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం ఇక్కడే ఉంది. అయితే, ఈ నియోజకవర్గం కృష్ణాజిల్లాలో ఉండటం వల్ల సమస్యలు వస్తున్నాయి. గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత గ్రామాల జాబితాలో కూడా గన్నవరం మండలంలోని చాలా గ్రామాలు ఉన్నాయి. గత టీడీపీ ప్రభుత్వం పంచాయతీల తీర్మానం కోరగా, అన్ని పంచాయతీలు మిగతా 6లో..

### గన్నవరాన్ని ఎన్టీఆర్‌లోనే కలపాలి



గన్నవరాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిన అవసరం ఉంది. గన్నవరం మండలం విజయవాడకు అతి దగ్గర. విజయవాడ అభివృద్ధి అంతా గన్నవరంవైపు జరుగుతుంది. ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే మంచి అవకాశంగా భావించవచ్చు. జిల్లా హెడ్ క్వార్టర్ మచిలీపట్నం చాలా దూరంగా ఉంది. అంతర్జాతీయ విమానాశ్రయానికి విజయవాడ పేరు ఉంది. వీఐపీలు వచ్చినప్పుడు ప్రొటోకాల్ కోసం రావాలన్న అధికారులు మచిలీపట్నం నుంచి రావాలి. నియోజకవర్గ పునర్విభజనకు అవకాశం కనిపించట్లేదు. మరింత అభివృద్ధి చెందాలంటే ఎన్టీఆర్ జిల్లాలో గన్నవరం ఉంటేనే బాగుంటుంది. కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మంచే ఎక్కువ జరుగుతుంది.
- గన్నె వెంకట్రావు, ఆర్థిక విశ్లేషకుడు, గన్నవరం

### పెనమలూరు కోసమేనా?

పెనమలూరు నియోజకవర్గం విజయవాడను ఆనుకుని ఉంటుంది. దీంతో తమ నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. కంకిపాడు, పెనమలూరు గ్రామాలు గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత జాబితాలో ఉన్నాయి. రాజకీయ నేతలు మాత్రం పెనమలూరును కృష్ణాలోనే ఉంచాలని పట్టుబడుతున్నారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు కూడా మంత్రుల సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. పెనమలూరు 'పంచాయితీ' కారణంగానే ఉమ్మడి కృష్ణాజిల్లా అంశాన్ని తాను చూసుకుంటానని, తనకు వదిలేయమని సీఎం పేర్కొన్నారు. దీంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో మార్పులు, చేర్పులు జరగలేదు.



తన కాళ్లకు ఆపరేషన్ జరగలేదని చూపుతున్న యాళ్ల సావిత్రి

# గుండె సమస్య.. మోకీలుకు ఆపరేషన్!

## నకిలీ బిల్లులతో గుడివాడలో ఈవీఆర్ ఆస్పత్రి దందా!

- వైద్య శిబిరంలో యాంజియోగ్రామ్ చేయించుకుంటే.. మోకీలుకు ఆపరేషన్ జరిగినట్లు బిల్లు చేసుకున్న వైనం
- అవాక్కైన బాధితురాలు, బంధువులు
- ఇదేంటని ప్రశ్నిస్తే దురుసు సమాధానం
- ఆస్పత్రి యాజమాన్యం తీరుపై సర్వత్రా విమర్శలు

గుడివాడలో ఈవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ముసుగులో జరుగుతున్న ఘరానా మోసం బయట పడింది. ఉచిత వైద్య శిబిరాల పేరుతో ప్రజలను రప్పించి.. వారికి శస్త్ర చికిత్సలు జరిగినట్టు నకిలీ బిల్లులు సృష్టించి ప్రభుత్వం నుంచి భారీగా దోచుకుంటున్నారు. విషయం తెలుసుకుని ఓ బాధితురాలు ఆస్పత్రి యాజమాన్యాన్ని నిలదీస్తే దురుసుగా ప్రవర్తించడం చర్చనీయాంశంగా మారింది.

**గుడివాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** గుడివాడలో నడుస్తున్న ఈవీఆర్ ఆస్పత్రి తీరుపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఆస్పత్రిలో ఈ నెల మొదటి వారంలో ఈవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఉచిత వైద్య శిబిరం మూడు రోజుల పాటు నిర్వహించారు. గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు శ్రీకాళహస్తి కాలనీకి చెందిన యాళ్ల సావిత్రి ఈ శిబిరానికి వెళ్లి గుండెకు సంబంధించి యాంజియోగ్రామ్ పరీక్షలు చేయించుకున్నారు. ఆ సమయంలో సావిత్రితో హడావిడిగా ఖాళీ పత్రాలపై సంతకాలను ఆస్పత్రి సిబ్బంది తీసుకున్నట్టు తెలిసింది. ఈ నెల 18వ తేదీన ఈవీఆర్ ఆస్పత్రిలో సావిత్రి చేరినట్లు, 19వ తేదీన శస్త్రచికిత్స చేసినట్లు, 20వ తేదీన ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు మిగతా 6లో..

# చెట్టూ.. దర్జాగా దోచేట్టు

- జలవనరుల శాఖలో చెట్లు మాయం
- కాల్వగట్లపై ఎదిగిన వృక్షాల నరికివేత
- జొన్నపాడు పరిధిలో 22 సుబాబుల్ చెట్లు హాంఫట్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారికి షోకాజ్, బదిలీ



చెట్టు కొలతలు వేస్తున్న ఉద్యోగి

**(ఆంధ్రజ్యోతి-విజయవాడ):** ఉమ్మడి జిల్లాలో జలవనరుల శాఖకు వేలాది ఎకరాల్లో భూములున్నాయి. ఈ భూముల్లో ఉన్న చెట్ల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. చెట్టుపై కన్ను పడిన మర్నాడే మోడుగా మారిపోతోంది. ప్రకాశం బ్యారేజీ దిగువన నాలుగు కాల్వలు ఉన్నాయి. బందరు, ఏలూరు, రైవస్, బుడమేరు కాల్వలు దిగువకు వెళ్లే కొద్దీ వేర్వేరు ప్రదేశాల్లో కలుస్తాయి. ఒక్క ఏలూరు కాల్వ మాత్రమే నేరుగా ఏలూరు నగరంలోకి వెళ్తుంది. ఇందులో బుడమేరు స్పెషల్ డివిజన్ పరిధిలో ఉంటుంది. మిగిలిన కాల్వలన్నీ ఇరిగేషన్ పరిధిలోనే ఉంటాయి. దిగువకు వెళ్లే కొద్దీ ఈ కాల్వలకు అనుబంధంగా పిల్ల కాల్వలు, డ్రెయినేజీలు ఉంటాయి. సాగునీటి కాల్వలన్నీ ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోకి వస్తాయి. ఈ కాల్వలకు రెండు వైపులా గట్లపై నిద్ర గన్నేరు, సుబాబుల్ చెట్లు ఉన్నాయి. కొద్దినెలలుగా ఈ చెట్లు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. కనిపించిన చెట్టును నచ్చిన వాళ్లు నరుక్కుపోతున్నారు. ఈ విషయం తెలిసినా జలవనరుల శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఆయా గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

### నందివాడలో చెట్లు మాయం

నందివాడ మండలంలో నూతులపాడు గ్రామం పరిధిలో జొన్నపాడు కాల్వ ప్రవహిస్తోంది. దీనికి బ్రాంచ్ కెనాల్‌గా ఉన్న నూతులపాడు కాల్వగట్లపై కొన్నేళ్లుగా నిద్ర గన్నేరు, సుబాబుల్ చెట్లు పెరిగాయి. ఒక్కో చెట్టు 2.50 అడుగుల చుట్టుకొలత నుంచి మూడు అడుగుల చుట్టు కొలతల పరిమాణంలో ఎదిగాయి. సుబాబుల్ చెట్లను గ్రామంలో కొంతమంది వారి పెరట్లలో పెంచుకున్నారు. వాటిని కొనుగోలుదారులకు విక్రయించారు. గడచిన నెలలో గ్రామంలో ఇళ్ల ఆవరణలో పెంచుకున్న సుబాబుల్ చెట్లను కొంతమంది అమ్మేశారు. వాటిని నరుక్కోడానికి వచ్చిన వారికి ఇరిగేషన్ కాల్వగట్లపై ఉన్న సుబాబుల్, నిద్ర గన్నేరు చెట్లు కనిపించాయి. ఇళ్ల ఆవరణలో ఉన్న చెట్లను నరుక్కున్న కొనుగోలుదారులు పనిలో పనిగా కాల్వగట్లపై ఉన్న సుబాబుల్, నిద్రగన్నేరు చెట్లను నరుక్కుని కలపను తరలించుకుపోయారు. దీనిపై గ్రామస్తులు.. జలవనరుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొత్తం 22 సుబాబుల్ చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరుక్కుని తీసుకెళ్లినట్టు గుర్తించారు. ఒక్కో చెట్టు మార్కెట్ విలువ రూ.7 వేల నుంచి రూ.8వేలు ఉంటుందని అంచనా.

### ఫిర్యాదు చేసినందుకు బదిలీ

ఇరిగేషన్ జొన్నపాడు సెక్షన్ ఏఈ, లాక్ సూపరింటెండెంట్లు, గుమస్తాలు కాల్వగట్లను పరిశీలించారు. ఎక్కడెక్కడ మిగతా 6లో..

# మిల్లర్ల దగా!

ధాన్యం కొనుగోలులో మిల్లర్లు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. యంత్రాలతో కోసి ధాన్యం ఆరబెట్టిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని సంచుల్లోకి ఎత్తుతున్నారు. వెంటనే పంపాల్సిన వాహనాలను మిల్లర్లు కావాలని ఆలస్యంగా పంపుతున్నారు. దీంతో ఒకటి రెండు రోజుల పాటు సంచుల్లో నిల్వ ఉన్న ధాన్యంలో తేమశాతం పెరిగి రంగుమారుతోంది. దీన్ని ఆసరాగా తీసుకుని మిల్లు యజమానులు ధాన్యం నాణ్యతగా లేదని వంకలు పెడుతూ 75 కిలోల బస్తాకు ఐదు నుంచి ఆరు కిలోల వరకు తగ్గించి ఇస్తామని బేరం పెడుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో రైతులు వారు చెప్పినట్టే చేస్తున్నారు. ఒక లారీ ధాన్యానికి రూ.35 వేల వరకు నష్టపోతున్నారు.



సంచుల్లో ఎత్తి మిల్లుకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం

- ధాన్యం కొనుగోలులో మాయాజాలం
- ఆర్ఎస్‌కేలో పేరు నమోదు చేసుకుని ధాన్యం సంచుల్లోకి ఎత్తుతున్న రైతులు
- వాహనాలు పంపడంలో జాప్యం చేస్తున్న మిల్లు యజమానులు
- సంచుల్లో నిల్వ ఉండటంతో తేమశాతం పెరిగి రంగు మారుతున్న ధాన్యం
- నాణ్యత లేదంటూ బస్తాకు 5 నుంచి 6 కిలోల తగ్గింపు
- ఒక లారీ ధాన్యానికి మద్దతు ధరలో రూ.35 వేలు వరకు కోత

**ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం:** వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా రైతులు అందుబాటులో ఉన్న యంత్రాల ద్వారా వరి కోతలు పూర్తి చేస్తున్నారు. ధాన్యం ట్రాక్టర్ల ద్వారా రహదారులపైకి చేర్చుతున్నారు. మచిలీపట్నం- విజయవాడ జాతీయ రహదారి గుడివాడ, పామర్రు, పెడన, మొవ్వ తదితర ప్రాంతాల్లో రహదారులపై ధాన్యం ఆర బెడుతున్నారు. వాతావరణం బాగుండక పోవడంతో రైతులు ధాన్యం త్వరితగతిన విక్రయించేందుకే మొగ్గు చూపుతున్నారు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి అక్కడ తమ పేర్లు నమోదు చేయించుకుని ధాన్యం సంచులకు ఎత్తుతున్నారు. ఇక్కడే అసలు కథ ప్రారంభమవుతోంది. ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీలు, ట్రాక్టర్లను సకాలంలో పంపకుండా మిల్లు యజమానులు కావాలని జాప్యం చేస్తున్నారు. ఒకటీ రెండు రోజులు ఆలస్యంగా లారీలను పంపి ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారు. సంచుల్లోనే ఒకటీ రెండు రోజులపాటు ధాన్యం ఉండటంతో తేమశాతం పెరిగి, ధాన్యం రంగు మారుతోంది. దీంతో మిల్లర్లు రైతులను పిలిపించి ధాన్యం నాణ్యత సక్రమంగా లేదని, రంగు మారిందని, తప్ప, తాలుశాతం అధికంగా ఉందని తదితర కారణాలు చెప్పి 75 కిలోల బస్తాకు ఐదు నుంచి ఆరు కిలోలు తగ్గిస్తామని బేరం పెడుతున్నారు. ఇదేమని రైతులు ప్రశ్నిస్తే వేరే మిల్లుకు ధాన్యం తీసుకెళ్లి విక్రయించుకోవాలని చెబుతున్నారు. దీంతో 350 బస్తాల ధాన్యం ఉన్న లారీలో బస్తాకు ఐదు నుంచి ఆరు కిలోలను తగ్గిస్తే రూ.35 వేల వరకు రైతులు నష్టపోవాల్సి వస్తోంది. దిక్కుతోచని స్థితిలో రైతులు మిల్లర్లు చెప్పిన షరతులకు ధాన్యం విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మిగతా 6లో..

### కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి కొలుసు

జిల్లాలో గత పదిరోజులుగా యంత్రాలతో వరి కోతలు ఊపందుకున్నాయి. కోడూరు, నాగాయలంక, మచిలీపట్నం సౌత్ మండలాల్లో మినహా అన్ని మండలాల్లో జోరుగా సాగుతున్నాయి. దీంతో వరి కోతలు పూర్తి చేసిన రైతులు పొలాల్లో నుంచి ధాన్యం తీసుకువచ్చి రహదారులపై పోసి ఆర బెడుతున్నారు. మొవ్వ మండలంలో ఓ కార్యక్రమానికి వెళ్తున్న మంత్రి కొలుసు పార్థసారధి పామర్రు, పరిసర

కల్యాణ మహోత్సవంలో మంగళ సూత్రాలు చూపిస్తున్న అర్చకులు



# కమనీయం సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణం

**మోపిదేవి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** శ్రీవల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి కల్యాణ మహోత్సవాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత ప్రాతఃకాలార్చన, గోపూజ, నిత్యహోమం శాస్త్రోక్తంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వేదికపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు. స్వామివారికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ తంతును ప్రారంభించారు. భక్తుల జయజయధ్వానాల నడుమ స్వామివారి కల్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. మయూర వాహనంపై బుధవారం రాత్రి స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.



విశేష అలంకరణలో శ్రీవల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి

# సివిల్ సప్లయిస్‌లో అవినీతి రాజు

- డీఎం సివిల్ సప్లయస్‌లో కాంట్రాక్టు ఉద్యోగి హవా
- కార్యాలయంలో ఉద్యోగుల సపోర్టుతో వ్యవహారాలు
- ధాన్యం కొనుగోళ్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ వరకు..
- రైస్ మిల్లుల యాజమాన్యాలకు ఆత్మీయుడు
- ఎంపిక చేసిన మిల్లులకే నాణ్యమైన ధాన్యం రవాణా
- ప్రైవేట్ వ్యాపారులకు అండ.. రైతుల నెత్తిన బండ
- రైతు సేవా కేంద్రాలన్నీ ఆయన గుప్పెట్లోనే..
- ఎన్నో ఆరోపణలు ఉన్నా చర్యలు శూన్యం



**(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :** జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ కార్యాలయంలో ఆ కాంట్రాక్టు ఉద్యోగిదే హవా. జిల్లా మేనేజర్‌గా ఎవరొచ్చినా క్షణాల్లో తన మాయలో పడేస్తాడు. అతని హవా నిలబెట్టడానికి ఆఫీసులో పనిచేసే కొందరు ఉద్యోగులు తెగ ఆరాట పడుతుంటారు. ప్రభుత్వ ఉద్యోగిగా తప్పులు చేసినప్పుడు దొరికిపోతే క్రమశిక్షణా చర్యలకు గురికావాలి. అదే కాంట్రాక్టు ఉద్యోగికి అప్పగిస్తే నెపం అతనిపై పడుతుంది. కాంట్రాక్టు ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించగలరు. అంతకుమించి చర్యలుండవని ఉద్యోగులే అతనికి సహకరిస్తున్నారు.

### మిల్లుల్లో మాయ

ధాన్యం ఆడించటానికి ఏదైనా మిల్లులకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద గుర్తింపు ఇవ్వాలన్నా.. తీసేయాలన్నా ఆ కాంట్రాక్టు ఉద్యోగి ఇష్టమే. తనకు నచ్చిన వారిని కస్టమ్ మిల్లింగ్‌కు ఎంపిక చేస్తాడు. ఆయనకు నచ్చాలంటే.. మిల్లుల యాజమాన్యాలు కొన్ని అవసరాలు తీర్చాలి. లేకపోతే చుక్కలు చూపిస్తాడు. తనకు నచ్చిన మిల్లులకు క్వాలిటీ ధాన్యాన్ని తరలించే బాధ్యతలను కూడా ఆ కాంట్రాక్టు ఉద్యోగే తీసుకుంటాడు. దీనికోసం ఆయన జిల్లావ్యాప్తంగా రైతు సేవా కేంద్రాలను గుప్పెట్లో పెట్టుకున్నాడు. రైతు సేవా కేంద్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా సరే.. డీఎం సివిల్ సప్లయిస్ ఆఫీసు నుంచి ఆయనే ఇస్తుంటాడు. దీంతో రైతు సేవా కేంద్రాల సిబ్బంది అంతా ఆ కాంట్రాక్టు ఉద్యోగి చెప్పినట్టు నడుచుకుంటారు. ధాన్యం కొనుగోలు వ్యవహారాలను చూస్తున్న ఆ కాంట్రాక్టు ఉద్యోగి ఏ మిల్లులకు మంచి ధాన్యాన్ని పంపించాలో నిర్దేశిస్తాడు.

### రైతు ఇష్టాన్ని కాదని..

రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం ఏ మిల్లుకు తోలాలన్నది రైతుల ఇష్టమే. కానీ, కాంట్రాక్టు ఉద్యోగి చెప్పుచేతల్లో ఉండే రైతు సేవా కేంద్రాల్లోని ఉద్యోగులు ఆయన చెప్పినట్టుగా రైతులతో సంబంధం లేకుండా పలు మిల్లులకు ఆర్డర్ కొడతారు. రైతులు ప్రశ్నిస్తే ఫలానా మిల్లు బ్యాంకు గ్యారెంటీ (బీజీ)లు సరిగ్గా ఇవ్వరని, ఇబ్బందులు వస్తాయని చెబుతారు. మేము చెప్పే మిల్లులైతే బీజీలు సక్రమంగా ఇస్తాయని, ఇబ్బంది ఉండదని నమ్మిస్తారు.

### ప్రైవేట్ వ్యాపారులకు వెన్నుదన్నుగా..

జిల్లాలో ప్రైవేట్ వ్యాపారులతో కూడా కాంట్రాక్టు ఉద్యోగికి సంబంధాలు ఉన్నాయి. ప్రైవేట్ వ్యాపారులు.. రైతుల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర కంటే రూ.500-రూ.700 తక్కువగా మిగతా 6లో..

**29, 30 తేదీల్లో కోస్తాతీరంలో**

# భారీ వర్షాలు

**మచిలీపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** బంగాళాఖాతంలో ఏర్పడే వాయుగుండం ప్రభావంతో ఈ నెల 29, 30 తేదీల్లో కోస్తాతీరం వెంబడి పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ బుధవారం హెచ్చరికలు జారీ చేసింది. డిసెంబరు 1వ తేదీన కూడా కోస్తా తీరం వెంబడి ఒకమోస్తరు వర్షం పడుతుందని పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

## దేశ సమైక్యతకు స్ఫూర్తి వల్లభాయ్ పటేల్

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- వీరవల్లి ప్రాజెక్ట్ కామధేనులో సర్దార్ పటేల్ విగ్రహావిష్కరణ

6

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ విజేతలు కృష్ణా, నెల్లూరు

6



గుడ్లవల్లేరు కేడీసీసీ బ్యాంక్‌లో భోగరాజు పట్టాభి సీతారామయ్య, అడుసుమిల్లి అశ్వర్ధనారాయణ మూర్తి విగ్రహాల ఆవిష్కరణ చేసిన నెట్టెం రఘురామ్, వెనిగండ్ల, రావి, పిన్నమనేని తదితరులు

## దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పునాది వేసిన భోగరాజు పట్టాభి, అడుసుమిల్లి

» విగ్రహావిష్కరణలో నెట్టెం రఘురాం

గుడ్లవల్లేరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అవసరమైన సంస్కరణలు చేపట్టి సహకార బ్యాంకింగ్‌ని దూరదృష్టితో ఆలోచించిన మహనీయుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య.. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం భూమి తనఖా బ్యాంక్ స్థాపించి 35 సంవత్సరాలు అధ్యక్షునిగా ఉంటూ రైతాంగానికి సేవలందించిన గ్రామీణ ఆర్థిక నిర్మాణాన్ని బలోపేతం చేసిన మరో మహోన్నత వ్యక్తి అడుసుమిల్లి అశ్వర్ధనారాయణ మూర్తి.. వీరిరువురి విగ్రహాలను గుడ్లవల్లేరు కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమని బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీరఘురామ్ అన్నారు. అశ్వర్ధనారాయణ మూర్తి 120వ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో వీరిరువురి విగ్రహాలను నెట్టెం రఘురామ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ, మహనీయుల ముందు చూపు, సేవానిరతి వల్ల నేడు సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రైతులకు రుణాలు అందిస్తున్నాయన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ, అశ్వర్ధనారాయణ మూర్తి ఆలోచనల వల్ల గుడ్లవల్లేరులో ఆర్థిక చైతన్యం, విద్యా వ్యాప్తి, సామాజిక ఎదుగుదల సాధ్యమయ్యాయన్నారు. దేశంలోనే తొలి భూమితనఖా బ్యాంక్ గుడ్లవల్లేరుకు తీసుకొచ్చిన మహావ్యక్తిగా కొనియాడారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. వృద్ధులకు వస్త్ర దానం చేశారు. కార్యక్రమంలో వల్లూరుపల్లి రామకృష్ణ, కొడాలి వెంకట కృష్ణారావు, వల్లభనేని సుబ్బారావు, వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కొనరాజు బాపయ్యచౌదరి, మనోహర్, పొట్లూరి రవికుమార్, యనిగళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శివయ్యకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

## పెండింగ్ కౌలు వెంటనే చెల్లించాలి

» రైతు నాయకుడు నాయన ప్రభాకరరావు

గన్నవరం నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : అమరావతి రైతులకు ఐదేళ్ల కౌలు గడువు పెంచిన విధంగా విమానాశ్రయ విస్తరణకు భూములు ఇచ్చిన రైతులకు కూడా పెంచాలని గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములు ఇచ్చిన రైతు నాయకుడు నాయన ప్రభాకరరావు ప్రభుత్వాన్ని కోరారు. విమానాశ్రయ విస్తరణకు భూములు ఇచ్చిన రైతుల ఖాతాలలో కౌలు జమ చేయలేదని, వెంటనే పెండింగ్‌లో ఉన్న కౌలును జమచేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కేవీ శివయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ, 2014లో ల్యాండ్ పోలింగ్ ద్వారా భూములు ఇచ్చామన్నారు. ఎకరానికి రూ.50 వేలు కౌలు ఇస్తామన్నారని, ఆ తర్వాత ఏడాది నుంచి రూ.5వేలు పెంచుతూ పదేళ్ల వరకు ఇస్తామని చెప్పారని తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి పదేళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు రైతులకు పూర్తిగా కౌలు జమ చేయలేదన్నారు. ఒకటి నుంచి ఏడేళ్ల వరకు ప్రభుత్వం, ఎనిమిది నుంచి సీఆర్డీఏ అధికారులు ఇచ్చినట్టు చెప్పారు. ఒకటి నుంచి ఏడేళ్ల మధ్యలో చాలామంది రైతులకు బకాయిలు ఉన్నాయన్నారు. కొంతమందికి మాత్రమే జమ చేశారన్నారు. పదో ఏడాది కౌలు పూర్తిగా రావాల్సి ఉందని చెప్పారు. భూములు ఇచ్చిన రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు జి.రంజిత్, పువ్వాడ శ్రీహరి, కె.వెంకట్, అక్కినేని విజయకుమార్, మాగంటి రెడ్డియ్యచౌదరి, జి.సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈగా తిరుమలకుమార్

» ఉమ్మడి కృష్ణా ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు!

» విద్యాసాగర్ సరెండర్‌ను ఆమోదించిన ప్రభుత్వం

[ఆంధ్రజ్యోతి ఎక్స్‌ట్రా]

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) విభాగం ఎన్టీఆర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా సీహెచ్ తిరుమల కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి ఎస్ఈ విద్యాసాగర్‌ను కలెక్టర్ లక్ష్మీశ సోమవారం ప్రభుత్వానికి సరెండర్ చేయటంతో.. మంగళవారం ప్రభుత్వం ఆగమేఘాలపై వైద్యారోగ్యశాఖ విభాగంలో డెప్యూటేషన్‌లో పనిచేస్తున్న తిరుమల కుమార్‌ను ఎన్టీఆర్ జిల్లాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా నియమించింది. ఈఈగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తిరుమల కుమార్ ఉమ్మడి కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు చేపట్టనున్నట్టు సమాచారం. మంగళవారం సాయంత్రం కలెక్టర్ మీడియాకు అధికారికంగా సమాచారాన్ని తెలిపారు. తాత్కాలికంగా జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈకి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## బస్టాండ్‌లో కత్తితో సైకో హల్‌చల్



పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి

తిరువూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బస్‌స్టాండ్‌లో గుర్తుతెలియన వ్యక్తి మద్యం మత్తులో కత్తితో బుధవారం ఉదయం హల్‌చల్ చేశాడు. బస్‌స్టాండ్‌లో తిరుగుతూ చంపుతానంటూ కత్తితో కొందరు వ్యక్తులపైకి దాడికి యత్నించాడు, బస్‌స్టాండ్‌లో బీభత్సం సృష్టిస్తుండటంతో, కొందరు అతడ్ని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పూర్తిమద్యం మత్తులో ఉన్నాడని, తనది నెపాల్ అని చెపుతున్నాడని, పూర్తివివరాలు తెలుసుకుంటున్నట్టు ఎస్సై కెవిజివి సత్యనారాయణ తెలిపారు.

## బస్సు డ్రైవర్‌పై దాడి ఘటనపై కేసు నమోదు

జగ్గయ్యపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : జగ్గయ్యపేట ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్‌పై జరిగిన దాడిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజు తెలిపారు. హైర్‌బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న షేక్ ఖాజా బాషా (26) విజయవాడ నుంచి జగ్గయ్యపేటకు 24వ తేది రాత్రి గం.8ల సమయంలో ఎస్జీఎస్ కళాశాల వద్ద ఆటో డ్రైవర్ బస్సుకు అడ్డం పెట్టి అసభ్యంగా మాట్లాడుతుండగా, బస్టాండు వద్దకు వస్తే మాట్లాడుకుందామని చెప్పి వచ్చేశామన్నారు. డిపోలో బస్సు అప్పగించేందుకు వెళ్లగా అక్కడకు ఆటోలో తన మిత్రులతో కలిసి వచ్చి దాడి చేశారని ఫిర్యాదు చేశాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినటు ఎస్సై రాజు తెలిపారు.

# దేశ సమైక్యతకు స్ఫూర్తి పటేల్

» మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

» ఆర్టికల్ 360 రద్దుతో సంపూర్ణ భారతావని

» రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న కృష్ణామిల్క్ యూనియన్

» పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్‌ది ప్రథమస్థానం



సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న వెంకయ్య, ప్రాజెక్ట్ కామధేనులో పాల ఉత్పత్తుల తయారీని వెంకయ్యనాయుడుకు వివరిస్తున్న కృష్ణామిల్క్ చైర్మన్ చలసాని , ఎండీ కొల్లి ఈశ్వరబాబు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ సమైక్యత కోసం ఎనలేని కృషిచేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. వీరవల్లి ప్రాజెక్ట్ కామధేను (విజయ పాల ఫ్యాక్టరీ) ఆవరణలో బుధవారం సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని అవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 565 సంస్థానాలను నయానా, భయానా విలీనం చేసి దేశ సమైక్యతకు బీజం వేయడంతో పాటు రైతులను సంఘటితం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్ అన్నారు. కాశ్మీరు సమస్యను పటేల్‌కు అప్పగించి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. అనేక సంవత్సరాల తరువాత ప్రధాని మోదీ చొరవతో ఆర్టికల్ 360 రద్దు చేసి చూపారని, ఆ సమయంలో రాజ్యసభ చైర్మన్‌గా తాను విధులు నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. 'ఏక్ దేశ్‌మే దో విధాన్, దో జెండా నహీ రహేగా' అంటూ చిన్ననాటి నుంచి నినాదాలు చేశామన్నారు. అదే స్ఫూర్తితో రాజ్యసభ చైర్మన్‌గా అప్పుడు జరిగిన సన్నివేశాలను, ప్రధాని మోదీ సహకారంతో చేసిన పనుల గురించి వివరించారు. ఓటింగ్ జరిగేటప్పుడు, రాజ్యాంగాన్ని గౌరవించడంలో అప్రజాస్వామికంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరించానన్నారు. భారత ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గా తన జీవితంలో అది ముఖ్యమైన ఘటనగా ఆయన అభివర్ణించారు.

### రాజకీయాలకతీతంగా సహకారంగం వర్ధిల్లాలి

వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు నష్టం వాటిల్లుతోందని, పాడి పరిశ్రమపై ఆధార పడిన రైతులు ఇంతవరకూ నష్టపోయిన దాఖలాలు లేవని వెంకయ్యనాయుడు అన్నారు. వీరవల్లిలోని ప్రాజెక్ట్ కామధేనులో(కృష్ణామిల్క్ యూనియన్)పాలఉత్పత్తుల తయారీ, ల్యాబ్ తదితర విషయాలను పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్‌ను ప్రారంభించారు. అనంతరం రైతులకు ముందస్తు బోనస్ చెక్కును వెంకయ్యనాయుడు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, పాలే కాకుండా పాల ఉత్పత్తుల ద్వారా గణనీయంగా ఆదాయం పెంచుకుంటూ రైతులకు పంచుతూ అభివృద్ధిచెందాలని అకాంక్షించారు.

13నెలల వయస్సులో తల్లిని కోల్పోయిన తనకు కాఫీ, టీ లాంటివి తెలయదన్నారు. తన జీవితంలో చాలా సంవత్సరాల తరువాత ఇప్పుడు ప్రాజెక్ట్ కామధేనులో పాలు తాగానని, విజయ పాలు నిజంగా అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ, వ్యక్తిత్వం, ఆదర్శం, సేవల్లో మేటి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముందు మాట్లాడటం కొంచెం భయంగా ఉందన్నారు. రైతు బిడ్డగా ఆయన దేశానికి చేసిన సేవలు, యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేలా సమాజాభివృద్ధికి ఆయన అందించన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మండవ జానకిరామయ్య లాంటి ఎందరో మహానుభావులు కృష్ణామిల్క్ యూనియన్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఆలపాటి సురేష్, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, ఎండీ కొల్లి ఈశ్వరబాబు, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌లో ప్రథమ బహుమతి సాధించిన కృష్ణాజట్టు బాలికలు, బాలికల సింగిల్స్ ద్వితీయ బహుమతి విజేత రుత్విక (కృష్ణా), బాలుర సింగిల్స్‌లో ద్వితీయ బహుమతి విజేత రుత్విక్ (కృష్ణా), బాలికల సింగిల్స్‌లో తృతీయ బహుమతి విజేత రోషిణి రష్మిత (పశ్చిమగోదావరి)

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ విజేతలు కృష్ణా, నెల్లూరు

మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో నెల్లూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రోలింగ్ కప్పు సాధించింది. ద్వితీయ బహుమతిని తూర్పుగోదావరి, తృతీయ బహుమతిని విశాఖ, నాలుగవ బహుమతిని పశ్చిమగోదావరి జిల్లా బాలురు గెలుచుకున్నారు. బాలికల బ్యాడ్మింటన్ పోటీల్లో కృష్ణాజిల్లా జట్టు విజేతగా నిలిచారు. నెల్లూరు ద్వితీయ, తూర్పుగోదావరి తృతీయ, అనంతపురం నాలుగో స్థానంలో నిలిచారు. సింగిల్స్‌కు పోటీల్లో నెల్లూరు జిల్లా క్రీడాకారుడు వర్షిత్ 30 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. విశాఖ క్రీడాకారుడు రుత్విక్ 27 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. కృష్ణాజిల్లాకు చెందిన కోనేరు మోక్షసాయి తృతీయ, కుందేటి సుహాస్‌లు 4వ స్థానంలో నిలిచారు. బాలికల సింగిల్స్‌లో కర్నూలుకు చెందిన ఎం.కనిష్క 30 పాయింట్లు సాధించి గెలుపొందింది. కృష్ణాజిల్లా కె.రుత్విక 25 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. తృతీయ స్థానంలో పశ్చిమగోదావరి, నాలుగో స్థానంలో నెల్లూరు నిలిచాయి. విజేతలకు కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ బహుమతులతోపాటు బందరు లడ్డూలు అందజేశారు. జాతీయస్థాయిలోనూ ఆంధ్రప్రదేశ్ జెండాను ఎగురవేయాలని కోరారు. జాతీయ పోటీలకు కర్నూలుకు చెందిన ఎం.తనిష్కారెడ్డి, కృష్ణా జిల్లాకు చెందిన కె.రుత్విక, పశ్చిమగోదావరికి చెందిన కె.రోషిణి, నెల్లూరుకు చెందిన జీవీ లతారెడ్డి, ప్రకాశంకు చెందిన బి.ఆషాశ్రీ, కృష్ణాజిల్లాకు చెందిన శ్రీరామ్ కావ్య, కడపకు చెందిన ఎల్.పూర్వజ, తూర్పుగోదావరికి చెందిన బి.దివ్యశ్రీలు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో నెల్లూరుకు చెందిన టి.వర్షిత్, విశాఖకు చెందిన వై.రుత్విక్, కృష్ణాజిల్లాకు చెందిన మోక్షసాయి, సుహాస్, ప్రకాశంకు చెందిన జి.షణ్ముఖవర్ధన్, విశాఖకు చెందిన బార్గవ్, కడపకు చెందిన ఈశ్వరప్రసాదరెడ్డి, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎం.ఎస్.శ్రీచక్రనివాస్‌లు ఎంపికయినట్టు పరిశీలకులు ప్రకటించారు.

## వీడని చిక్కుముడి

(5వ పేజీ తరువాయి)

విలీనానికి ఒప్పుకొన్నాయి. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో ఉంది. మిగిలిన 3 మండలాలను కూడా ఎన్టీఆర్‌లో కలపాలని ప్రజలు కోరారు. క్యాబినెట్ సబ్ కమిటీకి తమ అభిప్రాయాలు తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూడా ప్రతిపాదనలు ఇచ్చారు. కానీ, ఈ ప్రతిపాదనలను బుట్టదాఖలు చేయడంపై స్థానికంగా అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### పెనమలూరు ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుంది

\- ప్రొఫెసర్ దూళిపాళ్ల వెంకట్రావు, సిద్దార్థ డీమ్డ్ వర్సిటీ, కానూరు

పెనమలూరు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి. పెనమలూరు ప్రజలు ఏ జిల్లా అధికారిని కలవాలన్నా మచిలీపట్నం వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల ఖర్చుతో పాటు కాలం కూడా వృథా అవుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో కలిస్తే ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుంది.

### జిల్లా కేంద్రం చాలా దూరం

\- గౌరిపర్తి గణేశ్, మడిచర్ల, యువత. బాపులపాడు మండలం



బాపులపాడు మండలాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపాలి. నేను చదువుకుని వ్యవసాయం చేస్తూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాను. గ్రామంలో పొలం పనులు చూసుకుంటూ అవసరార్థం జిల్లా ప్రధాన కార్యాలయానికి వెళ్లాలంటే 60 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల అటు పొలం పనులు, ఇటు ఉద్యోగ విధినిర్వహణకు సమయం చాలక ఇబ్బంది పడుతున్నాను.

### సమస్యలను సరిదిద్దాలి



\- చింతా మానస, ఉంగుటూరు మండలం

ఉమ్మడి కృష్ణాజిల్లాగా ఉన్నప్పుడు వ్యక్తిగత పనులకు అధికారులను కలిసేందుకు అరగంటలో వెళ్లేవాళ్లం. ఇప్పుడు 60 కిలోమీటర్ల దూరంలోని మచిలీపట్నానికి వెళ్లడం వల్ల సమయం చాలట్లేదు. అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యటనల్లో బిజీగా ఉండటంతో సమస్యలు విన్నవించేందుకే రెండు, మూడుసార్లు తిరగాల్సి వస్తోంది. గత ప్రభుత్వం చేసిన ఇబ్బందికర పరిణామాలను సరిదిద్దకుండా ఉండటం సరికాదు.

## టైపిస్ట్ పరీక్షల సమయం కుదించడం దారుణం

» వీసీఐఏ సెక్రటరీ కృష్ణారావు

విజయవాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : టైపిస్టులకు నిర్వహించే పరీక్షల సమయం కుదించడం దారుణమని విజయవాడ కమర్షియల్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ సెక్రటరీ దాకినేడి కృష్ణారావు అన్నారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలుపుతూ టైప్ నేర్చుకునే వారికి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి 6 నెలలకు ఒకసారి నిర్వహించే పోటీ పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. రోజుకు 5 బ్యాచ్‌ల చొప్పున 2 రోజులకు 8 బ్యాచ్‌లుగా నిర్వహించేవారన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 400లకు పైగా ఇన్‌స్టిట్యూట్‌లు ఉపాధి పొందుతున్నాయన్నారు. ప్రభుత్వం తమకు ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోయినా పరీక్షల నిర్వహించే రోజులు కుదించడం బాధాకరమన్నారు. కనీసం రోజుకు రెండు పరీక్షలు నిర్వహించకుండా ఒకే పరీక్ష నిర్వహించడం దారుణమన్నారు. పరీక్షల సమయం కుదించడం వల్ల బ్యాచ్‌లకు మిషన్స్ మార్చుకోవడానికి సమయం సరిపోదన్నారు. దీనితో పాటు విద్యార్థులపై ఒత్తిడి పెరిగి పరీక్షల్లో ఫెయిలయ్యే అవకాశముందన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకుని యథావిధిగా 2 రోజులు పరీక్షలు నిర్వహించాలని బోర్డును కోరారు.



సమావేశంలో పాల్గొన్న చలసాని శ్రీనివాస్, తదితర నేతలు

## రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

గాంధీనగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నేటి యువతకు భారత రాజ్యాంగంపై అవగాహన లేకపోవడం దురదృష్టకరమని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి రాజ్యాంగంపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, యువత రాజకీయంగా ఎదగాలన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బుధవారం సాయంత్రం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. విద్యా వ్యవస్థలో రాజ్యాంగ అంశాలు పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ చైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఏడాది పాటు పాఠశాలలు, కళాశాలల్లో సదస్సులు నిర్వహిస్తామన్నారు. తులసీరామ్ యాదవ్ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. జేఏసీ నేతలు అజయ్ మేడిపల్లి, వరలక్ష్మీ, పూర్ణచంద్రరావు, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

## మిల్లర్ల దగా!

(5వ పేజీ తరువాయి)

ప్రాంతాల్లో మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి పొడవునా ఉన్న ధాన్యం రాశులను చూసి ఆగి రైతులతో మాట్లాడారు. ధాన్యంలో నాణ్యత సక్రమంగా లేదని, రంగు మారిందనే కారణాలు చూపి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, వాహనాలను సకాలంలో పంపడం లేదని రైతులు మంత్రి ఎదుట వాపోయారు. దీంతో మంత్రి వెంటనే కలెక్టర్‌బాలాజీకి ఫోన్ చేసి మాట్లాడారు. పామర్రు మండలం బల్లిపర్రుకు చెందిన రైతులతోపాటు ఇతర గ్రామాల రైతులు రహదారి పొడవునా ధాన్యం రాశులుగా పోసి ఆరబెడుతున్నారని తెలిపారు. వాహనాలు సమకూర్చడం లేదని రైతులు చెబుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. వెంటనే రహదారులపై ఉన్న ధాన్యం మిల్లులకు తరలించాలని, పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వంపె రైతుల్లో వ్యతిరేకత వస్తుందని, ఒకసారి ఆలోచించాలన్నారు. పోలీసుల సాయంతోనైనా లారీలను తీసుకు వచ్చి ధాన్యం మిల్లులకు తరలించాలని సూచించారు. లారీ యజమానులు, అన్ని మండలాల అధికారులతో సమన్వయం చేసుకుని ధాన్యం మిల్లులకు తరలించాలన్నారు. కాగా, కలెక్టర్ బాలాజీ గుడ్లవల్లేరు మండలం వేమవరపాలెంలో రహదారిపై ధాన్యం ఆరబెడుతున్న రైతులతో మాట్లాడారు. అబ్దుల్ సలాం అనే రైతు ఎకరం న్నర పొలంలో 1318 రకం వరి విత్తనం సాగుచేశానని, మంగళవారం యంత్రం ద్వారా కోత కోయించానని, ధాన్యంలో తేమశాతం తగ్గించేందుకు ఆరబెడుతున్నానని చెప్పారు. మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన వర్షంతో ధాన్యంలో కొంతమేర మానుగాయ వచ్చిందని తెలిపారు. ఎంత ధరకు ధాన్యం కొనుగోలు చేస్తారోనని అనుమానం వ్యక్తం చేశారు.

### తెలంగాణ సరిహద్దులో ధాన్యం లారీల నిలిపివేత

హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు జిల్లాకు వచ్చి స్థానిక వ్యాపారుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం లారీలు గరికపాడు చెక్‌పోస్టు దాటి తెలంగాణ సరిహద్దులోకి వెళ్లగానే నిలిపివేస్తున్నారని జిల్లాకు చెందిన వ్యాపారులు చెబుతున్నారు. గతంలో ధాన్యం విలువలో ఒకశాతాన్ని సెస్‌గా చెల్లిస్తే సరిపోయేదని, ప్రస్తుతం రెండు శాతం సెస్ రూపంలో చెల్లించాలని తెలంగాణ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని వ్యాపారులు అంటున్నారు. ఖమ్మం, సూర్యాపేట నుంచి మండపేటకు వెళ్లే ధాన్యం లారీలను ఒకశాతం సెస్ చెల్లింపు చేస్తే మన రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, ఈ పరస్పర విరుద్ధ నిబంధనలు ఏమిటో అర్థం కావడం లేదని ధాన్యం వ్యాపారులు పేర్కొంటున్నారు. తెలంగాణ ప్రాంతానికి ధాన్యం వెళితే కొంత మేర ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తొలగుతాయని వ్యాపారులు అంటున్నారు.

## చెట్టూ.. దర్జాగా దోచేట్టు

(5వ పేజీ తరువాయి)

ఎంతెంత మందం ఉన్న చెట్లను నరికారో గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ప్రక్రియ జరిగిన కొన్నిరోజులకు ఆ ఏఈకి ఊహించని పరిణామం ఎదురైంది. ఈ విషయంలో పోలీసులకు ఎవరు ఫిర్యాదు చేయమన్నారంటూ అధికారులు ఆయనకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఆ తర్వాత అక్కడి నుంచి బదిలీ చేశారు. దీనివెనుక ఒక డీఈ స్థాయి అధికారి ఉన్నారని గ్రామాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. జోగి రమేశ్ పెడన ఎమ్మెల్యేగా ఉంటూ, మంత్రిగా పనిచేసిన సమయంలో జలవనరుల శాఖలో చక్రం తిప్పిన అధికారే ఇప్పుడూ అదే విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీన్ని పాలకులు, ఉన్నతాధికారులు కట్టడి చేస్తారా, కొనసాగిస్తారా చూడాలి.

## సివిల్ సప్లయిస్‌లో అవినీతి రాజు

(5వ పేజీ తరువాయి)

కొంటారు. తేమశాతంతో పనిలేకుండా ధాన్యాన్ని కొంటామని చెబుతారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం 17 శాతానికి కంటే ఎక్కువగా ఉన్నా ధాన్యాన్ని కొంటారు. కల్లాల్లోనే కొంటారు. దీంతో రైతులు కూడా.. ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. ఇలా కొన్న ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులు రైతు సేవా కేంద్రాలకు వచ్చి రైతుల పేరుతో ఎంపిక చేసిన మిల్లులకు ధాన్యాన్ని పంపిస్తారు. ప్రభుత్వ మద్దతు ధర రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. రైతుల నుంచి ముందుగా డెబిట్ కార్డులు తీసుకుని, డబ్బు పడిన వెంటనే డ్రాచేసుకుంటున్నారు.ఇలాంటి వ్యవహారాలకు కాంట్రాక్టు ఉద్యోగి సహకారం అందిస్తున్నాడన్న ఆరోపణలున్నాయి.

## గుండె సమస్య.. మోకాలికి ఆపరేషన్!

(5వ పేజీ తరువాయి)

మెడికల్ రికార్డు సృష్టించారు. దీనికి సంబంధించిన ఓ పత్రం సావిత్రి ఇంటికి చేరింది. చూసిన బాధితురాలు సావిత్రి, ఆమె కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. గుండె సమస్యపై ఆస్పత్రికి వెళ్తే మోకాలుకు ఆపరేషన్ చేసినట్టు ఉండటం చూసి వెంటనే ఆస్పత్రికి వెళ్లి యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ విషయంపై మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, చేతనైంది చేసుకోవాలని దురుసుగా ప్రవర్తించారు. దీంతో బాధితురాలు మీడియాకు వివరాలు వెల్లడించారు. శస్త్రచికిత్స జరిగితే గాట్లు ఏవని, తనకు అసలు శస్త్రచికిత్స జరగలేదని తన కాళ్లను చూపించారు.



సావిత్రికి శస్త్రచికిత్స జరిగినట్టు తయారు చేసిన ధ్రువీకరణ పత్రం

### నకిలీ బిల్లులతో భారీ దోపిడీ!

ఈవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో నకిలీ మెడికల్ రికార్డులను సృష్టించి భారీగా దోపిడీకి పాల్పడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఉచిత వైద్య శిబిరాల పేరుతో ప్రజలను రప్పించి, పరీక్షల రిపోర్టుల అడిగితే వేలాది రూపాయలు వసూలు చేశారని రోగులు ఆరోపిస్తున్నారు. యాంజియోగ్రామ్ చేయించుకునేందుకు వెళ్లిన మహిళకు ఏకంగా మోకాలుకు శస్త్రచికిత్స నిర్వహించినట్లు రికార్డులు సృష్టించి ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని పక్కదారి పట్టించారని తెలిసింది. ఈ విధంగా ఎన్ని నకిలీ మెడికల్ రికార్డులను తయారు చేసి మోసాలకు పాల్పడుతున్నారోనని ప్రజాసంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, ఈవీఆర్ ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

### ఆది నుంచి వివాదాస్పదమే!

గుడివాడలో ఈవీఆర్ ఆస్పత్రి ఏర్పాటు చేసిన నాటి నుంచి వివాదాలకు కేంద్రంగా మారిందని విమర్శలు ఉన్నాయి. 2020-21 కరోనా సమయంలో జరిగిన దారుణాలు అన్నీ ఇన్నీ కావని స్థానికులు చెప్పుకుంటున్నారు. కరోనా నిర్ధారణ పరీక్షల పేరుతో సాగించిన దోపిడీ, కరోనా చికిత్స పేరుతో లక్షలాది రూపాయల వసూలు, కరోనా రోగి కుటుంబసభ్యులు నగదు చెల్లించలేని స్థితిలో ఉండటంతో వారి లారీని బలవంతంగా హస్తగతం చేసుకున్న ఘటనలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రతి కరోనా నిర్ధారణ పరీక్షకు రూ.1,500 వసూలు చేశారు. కరోనా పరీక్షలు చేయించుకున్నవారు మెడికల్ ఇన్సూరెన్స్ క్లయిమ్ చేసుకునేందుకు కరోనా పాజిటివ్ రిపోర్టులను అడిగితే ఇచ్చేందుకు నిరాకరించిన సందర్భాలున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడి మెండుగా ఉండటంతో ఇలాంటి ఘటనలు బయటకు రావడంలేదని సమాచారం.

## బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

| | |
|---|---|
| బ్రాయిలర్‌బర్డ్ | 122, 131, 142 |
| చికెన్ విత్ స్కిన్ | 232 |
| చికెన్ స్కిన్‌లెస్ | 242 |

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 660

## రైతులకు తానా సహకారం



**హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) :** ఆరుగాలం శ్రమించే రైతులకు తానా ఫౌండేషన్ ఉపక రణాలు అందిస్తూ సహకరించడం అభినందనీయమని టీడీపీ నేత యార్లగడ్డ సతీష్ కొనియాడారు. శోభనాద్రిపురంలో రైతులకు తానా ఫౌండేషన్ కార్యదర్శి కసుకుర్తి రాజా సహకారంతో అధికార ప్రతి నిధి కలపాల రాజాబాబు ఆధ్వర్యంలో ఉపకరణాలను బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన 150 మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లతో పాటు సేఫ్టీకిట్లు అందజేసినట్లు కలపాల రాజాబాబు వివరించారు.



ఉయ్యూరులో సీఐటీయూ నిరసన ప్రదర్శన

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**ఉయ్యూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** కార్మికులను కట్టుబానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఉయ్యూరు మండల కన్వీనర్ బి.రాజేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఉయ్యూరు సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచే యడం దుర్మార్గపు చర్యని ఆరోపించారు. సీఐటీయూ మండల కమిటీ సభ్యులు షరీఫ్, కిరణ్, నాగబాబు, షఫీ, పోతురాజు, జమదగ్ని పాల్గొన్నారు.

**పెనమలూరు :** కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను కేంద్రప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మండల సీఐటీయూ నాయకులు ఖాసీం డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ షేక్ నజీర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. లక్ష్మీ ప్రసన్న, సరళ, డేవిడ్ పాల్గొన్నారు.



రైతులకు మినరల్ మిక్చర్ అందజేస్తున్న చంద్రమోహన్

## పశుపోషణతో ఆర్థిక ప్రగతి

**గన్నవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థిక ప్రగతి సాధిస్తారని పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రమోహన్ అన్నారు. మండలంలోని సూరంపల్లి గ్రామీణ పశువైద్య కేంద్రంలో బుధవారం పశుసంవర్థక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఈలప్రోలు శ్రీనివాసరావుతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 122 పశువులకు గర్భకోశ సంబంధిత పరీక్షలు, పేడ, రక్త నమూన పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేశారు. స్థానిక పాలకేంద్రం అధ్యక్షులు ఈలప్రోలు రాంబాబు, అల్లాపురం పశుసంవర్థక శాఖ ఏడీఏ డాక్టర్ బాలకృష్ణ, ముస్తాబాద పశువైద్య కేంద్రం డాక్టర్ మేరీ వైడూర్యం, డాక్టర్ రెడ్డెమ్మ, డాక్టర్ హరిత, డాక్టర్ కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.



## పోస్టర్ ఆవిష్కరణ

**కానూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే అంతర్జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ దానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. వర్సిటీలోని వీసీ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ పి. వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్ ఎం. రవిచంద్ ప్రో. వీసీ ఏవీ రత్నప్రసాద్, ప్రొఫెసర్‌లు పాం దురంగారావు, వి. మల్లికార్జున్ తదితరులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సు సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిని, పచ్చదనం, స్మార్ట్ నగరాల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



రాణమ్మతల్లి ఆలయంలో కల్యాణోత్సవం

## వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి

**హనుమాన్‌జంక్షన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** స్థానిక నూజివీడు రోడ్డులోని రాణమ్మతల్లి ఆలయంలో స్కంద షష్ఠి సందర్భంగా బుధవారం శ్రీవల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అన్నే రాంబాబు ఆధ్వర్యంలో అర్చకులు మురళీశర్మ వేద మంత్రాలు మధ్య కల్యాణాన్ని జరిపారు. అధిక సంఖ్యలో దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**హనుమాన్‌జంక్షన్‌రూరల్:** వేలేరు, కానుమోలు, పెరికీడు, వీరవల్లి గ్రామాల్లో బుధవారం సుబ్రహ్మణ్యషష్ఠి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలేరులోని పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ధర్మకర్త అవిర్నేని బాబూరావు పర్యవేక్షణలో ఫణిభూషణం, జయ దంపతుల ఆధ్వర్యంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

● ఆరుగొలనులోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు దేవంభట్ల పురుషోత్తమశర్మ పర్యవేక్షణలో శ్రీధర్, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో 10మంది దంపతులు పాల్గొన్నారు. తదనంతరం చింతల వెంకటశివ అప్పారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 700మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

● పెరికీడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సూర్య నాగరాజు, సుశీలకుమారి దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.



వేలేరులో స్వామివారి కల్యాణం

# అభివృద్ధికి ఎన్నారైలు సహకరించాలి

**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**





బీబీగూడెం పంచాయతీ పాలకవర్గంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.. మానికొండలో బాలాంబతల్లికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న యార్లగడ్డ

**గన్నవరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తాము పుట్టిన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. మండలంలోని బీబీగూడెంలో దాతల సహకారంతో రూ. 55 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత వల్ల జాప్యం జరుగుతుందని దీన్ని నివారించేందుకు ఎన్నారైలు తమ సంపాదనలో కొంత భాగాన్ని సొంత గ్రామాల అభివృద్ధికి వెచ్చించాలని సూచించారు. నియోజకవర్గంలోని 84 గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువకులు విదేశాల్లో స్థిరపడ్డారని వారందరూ సహకరించాలని అభిప్రాయపడ్డారు. పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ స్థల దాతలు కాట్రగడ్డ వెంకట నారా యణ, వేమూరి గోపాలరావు కుటుంబ సభ్యులను, భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు విరాళంగా ఇచ్చిన డాక్టర్ బోయపాటి రాజేంద్ర లక్ష్మీ ప్రసాద్, రూ.పది లక్షల విరాళం ఇచ్చిన నాగళ్ళ విజయ లక్ష్మి(పద్మావతి), రూ.3లక్షల చొప్పున విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూ ర్ణయ్య (నల బాబు), పీఏసీఎస్ అధ్యక్షులు బోయ పాటి మురళీకృష్ణ (బుల్లియ్య)లను ఎమ్మెల్యే వెం కట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బాలాంబతల్లికి యార్లగడ్డ పూజలు

**ఉంగుటూరు:** మండలంలోని మానికొండ బాలాంబతల్లి అమ్మవారి 44వ వార్షికోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. వేదపండితులు కనగాల వెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆరికట్ల రవికుమార్ సతీసమేతంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేదపండితుల వేదాశీర్వచనములతో అమ్మవారిని దర్శించుకున్న యార్లగడ్డ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలుసు రవీంద్ర బాబు, కుందేటి చంద్రశేఖర్, గూడపాటి తులసీ మోహన్, కొండేటి వెంకటేశ్వరరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, ఆరికట్ల రవికుమార్, ఎడ్లపల్లి సాయిబాబు, బెజవాడ నాగేశ్వరరావు, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

### శివరామకృష్ణ మృతి తీరనిలోటు

**హనుమాన్‌జంక్షన్‌రూరల్:** పార్టీకి అంకితభావంతో పనిచేసే శివరామకృష్ణను కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రేమల్లె మాజీ ఉపసర్పంచ్ వడ్లపట్ల శివరామకృష్ణ(రాంబాబు) గుండెపోటుతో బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఎమ్మెల్యే యార్లగడ్డ శివరామకృష్ణ భౌతికకాయంపై టీడీపీ జెండా కప్పి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడపాటి తులసీమోహన్, పుట్టా సురేష్, కలపాల సూర్యనారాయణ, పింకు, కొల్లూరి చంద్రకాంత్, గుడివాడ విజయానంద్, చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే బోడె ప్రసాద్**





కోలవెన్నులో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్.. పోరంకిలో..

**కంకిపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) :** రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కోలవెన్ను గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్నా.. నీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులు నిత్యం వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయ పరుచుకొని ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలన్నారు. రైతులకు అవసరమైన ట్రాన్స్‌పోర్టు, గోనె సంచులు ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంచాలని అటు వ్యవసాయ, ఇటు రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భవన్నారాయణ, ఎంపీడీవో అనూష, ఏవో ఉషారాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పోరంకి, పెనమలూరుల్లో..

**పెనమలూరు:** పోరంకి, పెనమలూరుల్లో రైతన్నా.. నీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, మంచినేని పరమేష్, ఇతర నాయకులు రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి అవసరాలు, ఇబ్బందులను తెలుసుకొన్నారు. రైతు సంరక్షణ కేంద్రం నుంచి వచ్చిన వ్యవసాయ సహాయకులు అనూష, రైతులు చెన్నుపాటి రమేష్, పూర్ణచంద్రరావు, పరిమి యేసోబు, కొడాలి జైరాజు, ఉద్యానశాఖ అధికారి హరిచంద్ర, కిలారి శ్రీనివాసరావు పంటలకు సంబంధించిన సమస్యలను, నీటి సౌకర్యాలు, ఎరువుల అవసరాలు, ప్రభు త్వ పథకాలపై తమ అభిప్రాయాలను తెలిపారు.









ఉయ్యూరులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలో ఆర్డీఓ హేలా షారోన్.. పెనమలూరులో వెలగపూడి శంకరబాబు.. బాపులపాడులో.. పెరికీడులో..

# ప్రజాస్వామ్య దేశాలన్నిటిలో భారత్ మిన్న

**సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ దివాకర్‌బాబు**



ప్రసంగిస్తున్న సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దివాకర్‌బాబు

**కానూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** భారత రాజ్యాంగం ప్రపంచంలోని పలు ప్రజాస్వామ్య దేశాల కన్నా మిన్న అని సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ దివాకర్ బాబు అన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం కానూరులోని సిద్ధార్థ న్యాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం 76వ వార్షికోత్సవంలో ఆయన అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బీఎన్ రావు వంటి మహనీయులు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి సూత్రాలకు ప్రాధాన్యతనిచ్చారని ఆయన గుర్తుచేశారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేష్‌చంద్ర మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని భారత ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.

● కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ ప్రభుత్వ సహాయక న్యాయవాది పొట్లూరి సుదీప్తి, పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళలు రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు.

**ఉయ్యూరు :** భారత రాజ్యాంగ దినోత్సవం ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాల యం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీఓ బిఎస్.హేలాషారోన్, ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎస్.సరళకుమారి ప్రిన్సిపాల్ వివిఎస్‌బి రామలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేశ్‌బాబు ఉద్యోగులతో రాజ్యాంగ ప్రవేశిక పత్రం చదివించారు. ఎంపీడీవో కార్యా లయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో శేషగిరిరావు పూలమాలవేసి నివాళులర్పించారు.


**హనుమాన్‌జంక్షన్:** బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ పరిరక్షణతో పాటు దాని ఫలాలు భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఏపీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాపులపాడు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాలవేసి నివాళి అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహా నికి జడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని పూల మాలవేసి జోహర్లు అర్పించారు. ఎంపీడీవో కె.జోగేశ్వరరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం మండల ఏపీవో అశోక్ కుమార్,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**హనుమాన్‌జంక్షన్‌రూరల్:** పెరికీడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల ఫైనాన్స్ కార్పొ రేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, కొత్తూరి ఆంజనేయులు, బండారు సత్యనారాయణ, ప్రసాద్, ప్రసన్నపాల్గొన్నారు. ● బండారు గూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బర్రె లెనిన్, ఈఓ శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**పెనమలూరు :** మండలంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాడిగడప, పోరంకి, కానూరు తదితర గ్రామాల్లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ రచయిత బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. యనమలకుదురులో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాంప్రసాద్, దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకరబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మొక్కపాటి శ్రీనివాసరావు, తాడిశెట్టి వీరాస్వామి, బాలస్వామి, చిరావూరి శేషు, బూక్య రాజా, వీరంకి కుటుంబరావు, జన్ను నాగరాజు, యడ్లపల్లి సురేష్, తాడిశెట్టి ప్రసాద్, పరిసె గోపి తదితరులు పాల్గొన్నారు.

**కంకిపాడు :** భారత రాజ్యంగం యావత్తు భారతదేశానికి శిరోధార్యమని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. సరళ, టి. నాగరాణి, మాల మహానాడు నాయకులు సిరివెళ్ల చిట్టిబాబు, గోవాడ బెర్నార్డ్ షా, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

**విజయవాడ రూరల్ :** భారత రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలు నున్నలో బుధవారం ఘనంగా జరిగాయి. గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మంద వేణు మాదిగ, సీనియర్ నాయకులు తగరం విజయ్‌కుమార్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పత్తిపాటి బుచ్చయ్య, పచ్చిగళ్ల భాస్కర్, పత్తిపాటి సుందరయ్య, కలపాల అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడులో..



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చాన్సలర్ కేవీ చౌదరి, వీసీ, ప్రొ.వీసీ తదితరులు

## రీసెర్చ్ కాన్‌క్లేవ్-2026 పోస్టర్ ఆవిష్కరణ

**కానూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో వచ్చే ఏడాది జనవరి 23, 24 తేదీల్లో రీసెర్చ్ కాన్‌క్లేవ్-2026 సదస్సు జరగనుంది. బుధవారం వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ చాన్సలర్ కేవీ చౌదరి, వీసీ పి.వెంకటేశ్వరరావు, ప్రొ. వీసీ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ ఎం. రవిచంద్‌లు పలువురు ఫ్యాకల్టీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాన్సలర్ కేవీ చౌదరి విలేకరులతో మాట్లాడుతూ, వర్సిటీ పరిశోధన, అభివృద్ధి సెల్ ఆధ్వర్యంలో సీఎస్‌సీ, ఈసీఈ, ఐటీ, ఎంబీఏ విభాగాల సంయుక్త నిర్వహణలో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు సునీత, వెంకట్రావు, రాజేశ్వరరావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ఉయ్యూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** విద్యాశాఖలో సమూల మార్పులు తీసుకువచ్చి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి మరువరానిదని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ నిధులు రూ. 64.70 లక్షలతో నిర్మించిన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయ హాలు భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని, రానున్న రోజుల్లో ప్రైవేట్ విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతారన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార పంపిణీ, నాణ్యత పరిశీలించారు. ఉయ్యూరు చైర్మన్ సత్యనారాయణ, డీవైఈఓ పద్మారాణి, ఎంఈఓ సుధారాణి, హెచ్‌ఎం నాగేశ్వరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు శివ సాయిప్రసాద్, విజయలక్ష్మి పాల్గొన్నారు.







సీఎం చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న ఎంపీ చిన్ని , ఎమ్మెల్యేలు

## సార్.. నిధులు మంజూరు చేయండి..!

● సీఎంను కలిసిన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యేలు తాతయ్య, సౌమ్య

**జగ్గయ్యపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబును విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్‌తో కలిసి నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సచివాలయంలో కలిసి కోరారు. పోలంపల్లి మునేరు ఆనకట్ట తాత్కాలిక రింగ్ బండ్ ఏర్పాటుకు రూ.71.45 లక్షలు, కంచల-వేదాద్రి ఎత్తిపోతల పథకం అభివృద్ధికి రూ.15 కోట్లు తక్షణం మంజూరు చేయాలని కోరారు. రెండు పనులు యుద్ధప్రాతిపదికన చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. నిధులు మంజూరుకు సీఎం సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.



ధాన్యాన్ని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులతో సెల్‌ఫోన్లో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

● మంత్రి కొలుసు పార్థసారథి

**పామర్రు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** ప్రస్తుత వాతావరణ ప్రభావం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నియోజకవర్గంలోని తన స్వగ్రామమైన కారకంపాడు నుంచి విజయవాడ వెళ్తున్న ఆయన మార్గమధ్యంలోని పామర్రు-గుడివాడ వెళ్లే ప్రధాన రహదారిపై అన్నదాతలు ఆరబెట్టిన ధాన్యం రాశులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. రైస్ మిల్లర్లు, అధికారులు సమన్వయ లోపంతో ధాన్యం రవాణా సక్రమంగా జరగటం లేదని, రంగుమారిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవడంలేదని వాపోయారు. స్పందించిన మంత్రి పార్థసారథి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ డీకే బాలాజీ, పౌరసరఫరాల శాఖ అధికార్లకు ఫోన్‌లో వివరించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రైతన్నలకు ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్

● కలెక్టర్ బాలాజీ

**మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం విరాజిల్లుతోందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు అందరికీ సమానత్వం, సామ్యవాదం ఏర్పాటు చేశారన్నారు. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మనతో పాటు స్వాతంత్ర్యం వచ్చిన పాకిస్తాన్‌లో ఆశించినంతగా ప్రజాస్వామ్యం వర్ధిల్లలేదన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, కేఆర్‌సీఎస్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీఈవో పీవీజే రామారావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి చిన్న నరసింహులు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జాకిర్‌హుసేన్, కలెక్టరేట్ ఏవో రాధిక పాల్గొన్నారు.



రాజ్యాంగ పీఠిక చదువుతున్న సర్పంచ్‌లు

## రాజ్యాంగ దినోత్సవానికి ఆహ్వానితులుగా సర్పంచ్‌లు

● కృష్ణాజిల్లా నుంచి ముగ్గురి ఎంపిక

**చల్లపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవానికి చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఆహ్వానితురాలిగా పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర అవార్డుల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీగా చల్లపల్లి ఎంపికవగా, సీఎం చేతులమీదుగా సర్పంచ్, ఈవోలు అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగ దినోత్సవానికి పలు పంచాయతీల ఉత్తమ సర్పంచ్‌లను ఎంపికచేసి ఆహ్వానించగా, కృష్ణా జిల్లా నుంచి ఎంపికైన ముగ్గురిలో చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి ఒకరు. ఆమెతోపాటు కేసరపల్లి, ఉరివి సర్పంచ్‌లు చేబ్రోలు లక్ష్మీమౌనిక, పంచకర్ల సురేష్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ నిర్వహణలో భాగంగా నిర్ణీత సమయానికి రాష్ట్రం తరపున లైవ్‌లో రాజ్యాంగ పీఠికను సర్పంచ్‌లు చదివారు. భారత రాజ్యాంగంపై ప్రసంగం జరిగింది. డిప్యూటీ కమిషనర్ సుధాకరరావు, అడిషనల్ కమిషనర్, అధికారులు పాల్గొనగా, నోడల్ అధికారి వినోద్ పర్యవేక్షించారు.

## హక్కులను కాపాడుకోవాలి: కేవీపీఎస్

**విజయవాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేస్తూ కార్పొరేట్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ స్మృతివనం వద్ద కేవీపీఎస్, దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం 'రాజ్యాంగ పీఠిక పఠనం' కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు పీఠిక చదివి ప్రతిజ్ఞ చేయించారు. లేబర్‌కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమని ఆగ్రహించారు. కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండెమెడ క్రాంతికుమార్, ఆలిండియా దళిత, గిరిజన, బలహీన మైనారిటీ సంఘాల అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజ్ పాల్గొన్నారు.



కల్యాణం..

ఇందిరా ఫుడ్స్ అధినేత, పారిశ్రామికవేత్త మండవ వెంకటరత్నం, ఇందిర దంపతుల కుమారుడు సాయి నాగవిశాల్, గుత్తా శ్రీనివాసరావు, స్వరాజ్యలక్ష్మి కుమార్తె రాజిత వివాహం బుధవారం గన్నవరంలోని ఏబీ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, ఆంధ్రజ్యోతి ప్రింటర్ అండ్ పబ్లిషర్ కె.శేషగిరిరావులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు ఎంపీ కేశినేని చిన్ని, కేంద్ర ప్రత్యక్ష పన్నుల శాఖ మాజీ చైర్మన్ కేవీ చౌదరి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితర ప్రముఖులు హాజరయ్యారు. - ఆంధ్రజ్యోతి, గన్నవరం



ఆహ్వానం..

వచ్చే ఏడాది జనవరి 9 నుంచి 11 వరకు విజయవాడలో జరగనున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోకు రావాలని కోరుతూ మంగళవారం క్రెడాయ్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిసి ఆహ్వానం పత్రం అందజేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో క్రెడాయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మోహనరావు, సభ్యులు సీహెచ్ సతీష్, కే రఘురామ్, బీ పవన్ కుమార్, ఎస్ఎల్‌వీ రాజు, వీ మణికంఠ సీఎంను కలిసి ప్రాపర్టీ షో వివరాలు తెలిపి తప్పక రావాలని ఆహ్వానించారు. - వన్‌టౌన్, ఆంధ్రజ్యోతి

# సేంద్రియం అమృతతుల్యం

- వాతావరణ ప్రతికూలతలకు తట్టుకుంటున్న వరి
- బాపులపాడు మండలం వైకుంఠలక్ష్మీపురంలో నిరూపించిన రైతు
- సేంద్రియ వ్యవసాయంతో పంటను కాపాడుకున్న సత్యనారాయణ
- చిట్టి ముత్యాల సాగుతో ఖర్చు తక్కువ.. అధిక దిగుబడి, లాభాలు
- ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సహకరించాలని వినతి
- రసాయనాల వాడకం లేక భూమి సారవంతం

బాపులపాడు మండలంలోని వైకుంఠ లక్ష్మీపురంలో సేంద్రియ వ్యవసాయం చేస్తూ చుట్టుపక్క గ్రామాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు సరఫరా చేయడంతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తూ ఆదాయాన్ని గడిస్తున్న రైతు అట్లూరి వెంకట సత్యన్నారాయణ ప్రేరణగా నిలుస్తున్నారు. రసాయనాలతో నిండిన భూమి మొదటి రెండేళ్ల తనను తాను మెరుగుపరుచుకునేందుకు సమయం తీసుకోవడం వల్ల దిగుబడి కొంత తగ్గినా తరువాత వచ్చే దిగుబడులతో అదిపెద్ద విషయమే కాదంటున్నారు.

### ప్రతికూలతను తట్టుకుంటూ..

రసాయనాలతో పండించిన స్వర్ణ రకం వరిపంట మూడడుగుల మాత్రమే ఉన్నా ఇటీవల వచ్చిన తుఫానుకు నేల వాలిపోయింది. కానీ పక్కనే సత్యన్నారాయణ పండించిన వివిధ రకాల వరి



తుఫాను ప్రభావంతో వరిగిన రసాయనాలతో పండించిన వరి (మూడడుగులు), నిలబడే ఉన్న సేంద్రియ వ్యవసాయంతో పండించి వరి (ఐదడుగులు)

పంట సుమారు ఐదడుగులకు పైనే ఉన్నా అలాగే నిలుచుని ఉండటం సేంద్రియ వ్యవసాయంలోని మహత్తు. ఒకేరకం నేల అయినా రసాయనాలతో భూమి పట్టు కోల్పోయి పంట పడిపోతుందని, సేంద్రియ సాగుతో పంట వేర్లు భూమిలోకి చొచ్చుకుని పోవడంతో పంట ఒరగదని సత్యనారాయణ చెబుతున్నారు.

### ఆయనే రోల్‌మోడల్

2017లో సేంద్రియ వ్యవసాయంలో మొట్టమొదట దేశీయ విత్తనాలిచ్చి విజయ్‌రామ్ అనే శాస్త్రవేత్త తనకు ప్రోత్సాహ ఇచ్చారని అట్లూరి సత్యన్నారాయణ తెలిపారు. సేంద్రియ సాగులో మొదట రమేష్ అనే స్నేహితుడు కృష్ణవేణి అనే రకం కేజీ విత్తనాలిచ్చి ప్రోత్సహించాడని, వాటిని సాగుచేసి స్వయంగా వండడంతో కుటుంబసభ్యులు బాగున్నాయన్నారన్నారు. తదనంతరం వివిధ ప్రాంతాల్లో దేశీయ విత్తనాలను సేకరించి సాగు చేయడం మొదలు పెట్టి ఇప్పుడు తానే కొందరు రైతులకు అందిస్తున్నానన్నారు. విత్తనాలిచ్చిన రైతుల వద్ద తిరిగి విత్తనాలే తీసుకుంటూ ప్రోత్సహిస్తున్నానన్నారు. పిల్లలు పుట్టని వారికి, గర్భవతులకు, పిల్లలకు పాలిచ్చే తల్లులకు అవసరమైన సేంద్రియ వరి కూడా సాగు చేస్తున్నానన్నారు.

ఎకరానికి 40 బస్తాలు పండించిన రైతు రసాయన ఎరువులు, పురుగుమందులకు సగానికి పైగా ఖర్చు చేస్తుంటే సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతు అందులో పావు వంతు కూడా ఖర్చులేకుండా వరిపంటను పండిస్తున్నాడు. 20 ఎకరాలు సాగుచేసే రైతుకంటే ఐదెకరాల్లో వైవిధ్యభరిత దేశీయ విత్తనాలతో సేంద్రియ సాగు చేసిన రైతు ఎక్కువ లాభాలు గడిస్తున్నాడు. సేంద్రియ ఉత్పత్తులకున్న అత్యధిక డిమాండ్ ఆధారంగానే ఇది సాధ్యమౌతోంది. చిట్టిముత్యాల రకంతో చేసిన బిర్యానీకి ఎంత డిమాండ్ ఉందో నగరాల్లోని హోటళ్లలో అడిగితే తెలుస్తుంది. రసాయనాలతో పండించిన బాసుమతి కేజీ రూ.50 ఉంటే దేశీయరకం చిట్టిముత్యాలు రూ.150 పలుకుతుంది.
- ఆంధ్రజ్యోతి, హనుమాన్ జంక్షన్ రూరల్



### సేంద్రియ ఉత్పత్తులకు డిమాండ్

తన కుమారుడి వివాహ సమయంలో సేంద్రియ వరితోనే భోజనాలు వండించానని, రుచి తెలుసుకున్న వారు ఇప్పటికీ తన వద్దకు వచ్చి బియ్యం కొనుక్కుంటారన్నారు. వివిధ ప్రాంతాల్లోని వైద్యులు, ఉపాధ్యాయులు, ఆరోగ్యం గురించి ఆలోచించేవారు తన వద్ద సాధారణ రకాలైన కేజీ రూ.100 నుంచి చిట్టిముత్యాలు, ఎరుపు రకాలు (మెడికల్ వాల్యూస్ ఉన్న) రూ.200 వరకూ బియ్యం కొనుగోలు చేస్తుంటారని వివరించారు.

### మార్కెటింగ్ సదుపాయం లేదు

సేంద్రియ ఉత్పత్తులకు ప్రజల్లో డిమాండ్ ఉన్నా, మార్కెటింగ్ సదుపాయం లేదని, ప్రభుత్వం సహకరిస్తే మరింతమంది సేంద్రియ సాగువైపు ఆకర్షితులవుతారన్నారు. ఈసాగులో ముఖ్యమైన వేపపిండి, ఆముదపుపిండి లాంటివి ప్రభుత్వం అందజేసి ప్రోత్సహిస్తే మరింతమంది రైతులు ముందుకు వస్తారన్నారు.



# రైళ్ల రాకపోకల్లో మార్పులు

**రైల్వేస్టేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమండ్రి, కడియం సెక్షన్ల మధ్య ఈనెల 27 నుంచి పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు జరగనున్నాయి. కొన్నింటిని రద్దు చేయటం, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేయటం, ఇంకొన్నింటిని దారిమళ్లించటం వంటి చర్యలుంటాయని, రైల్వే అధికారులు తెలిపారు. 12718 రైలును 29, 31న, 12717 రైలు జనవరి 29, 31న రద్దు చేశారు. 67262, 67261 రైళ్లను జనవరి 29న రద్దు చేశారు. 17249 రైలును జనవరి 28న 17250 రైలును జనవరి 29న రద్దు చేస్తున్నారు. 17239 రైలును జనవరి 28 నుంచి 30 వరకు 17240 రైలును జనవరి 29 నుంచి 31 వరకు రద్దు చేశారు. 12806 రైలును జనవరి 29, 30న 12805 రైలును జనవరి 28, 29న, 67285 రైలును జనవరి 29, 31న 67286 రైలును జనవరి 29, 31న, 17480 రైలు జనవరి 27న, 17479 రైలు జనవరి 28న, 12775 రైలు జనవరి 27న, 12776 రైలు జనవరి 28న, 22708 రైలు జనవరి 28న, 22707 రైలు జనవరి 29న, 17257 రైలు జనవరి 29, 30న, 17258 రైలు జనవరి 29, 31న, 67202, 67201, 67246, 67241 రైళ్లను జనవరి 29న రద్దు చేశారు. 17219 రైలును 28, 29న, రైలును 29, 30న రద్దు చేశారు. 07254, 07523, 22876 , 22575 రైళ్లను జనవరి 31న రద్దు చేశారు.

### పాక్షిక రద్దు...

17643 చెంగల్‌పట్టు - కాకినాడ పోర్టు జనవరి 28న బయలుదేరుతుంది. భీమవరం టౌన్, కాకినాడ పోర్టు మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అత్తిలి, తణుకు, నిడదవోలు, గోదావరి, రాజమండ్రి, ద్వారపూడి, అనపర్తి, సామర్లకోట, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టులో ఈ రైలును నిలుపుదల చేయరు. 17655 కాకినాడ పోర్టు - పుదుచ్చేరి జనవరి 29న బయలుదేరుతుంది. కాకినాడ పోర్టు - భీమవరం టౌన్ మధ్య పాక్షికంగా రద్దు చేస్తారు. కాకినాడ పోర్టు, కాకినాడ టౌన్, సామర్లకోట, అనపర్తి, ద్వారపూడి, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, అత్తిలి స్టేషన్లలో ఈ రైలు ఆగదు.

### దారి మళ్లింపు...

13352 అలప్పూజ-ధనబాద్ జనవరి 28న బయలుదేరుతుంది. ప్రస్తుతం కొవ్వూరు, గోదావరి, రాజమండ్రి, కడియం రూట్‌లో ప్రయాణించే ఈ రైలును కొవ్వూరు, రాజమండ్రి, కడియం మీదుగా మళ్లిస్తారు. గోదావరి స్టేషన్‌లో ఈ రైలు ఆగదు. 12804 హజరత్ నిజాముద్దీన్ - విశాఖపట్నం జనవరి 28న బయలుదేరుతుంది. నాగ్‌పూర్, బలార్ష, వరంగల్, విజయవాడ రూట్‌లో నడిచే ఈ రైలును నాగపూర్, దుర్గ్‌జంక్షన్, లాకోలి, సింగాపూర్ రోడ్డు, విశాఖపట్నం మీదుగా మళ్లిస్తారు. బలార్ష, వరంగల్, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఈ రైలు ఆగదు.

### సమయాల్లో మార్పులు..

12889 ఈటానగర్ జంక్షన్ - సర్ మోక్షగుండం ఎం విశ్వేశరయ్య టెర్మినల్ బెంగళూరు రైలు జనవరి 30న బయలుదేరుతుంది. 210 నిమిషాల మేరకు సమయంలో మార్పు చేశారు. 13351 ధన్‌బాద్ - అలప్పూజ జనవరి 30న బయలుదేరుతుంది. 180 నిమిషాల మేరకు సమయంలో మార్పు చేశారు.

### 42 ప్రత్యేక రైళ్ల పొడిగింపు..

07027 చర్లపల్లి - బ్రహ్మపూర్ శుక్రవారాల్లో నడుస్తుంది. డిసెంబరు 5 నుంచి జనవరి 30 వరకు 9 ట్రిప్పులు, 07028 బ్రహ్మపూర్ - చర్లపల్లి శనివారాల్లో బయలుదేరుతుంది. డిసెంబరు 6 నుంచి జనవరి 31 వరకు 9 సర్వీసులు, 07035 చర్లపల్లి - అనకాపల్లి శనివారాల్లో నడుస్తోంది. డిసెంబరు 6 నుంచి జనవరి 17 వరకు ఏడు సర్వీసులు నడుస్తుంది. 07636 అనకాపల్లి - చర్లపల్లి ఆదివారాల్లో నడుస్తుంది. డిసెంబరు 7 నుంచి జనవరి 18 వరకు 7 సర్వీసులు నడుస్తుంది. 07651 జల్నా - చాప్రా బుధవారాల్లో నడుస్తుంది. డిసెంబరు 3 నుంచి డిసెంబరు 31 వరకు అయిదు ట్రిప్పులు నడుస్తుంది. 07652 చాప్రా - జల్నా శుక్రవారాల్లో నడుస్తుంది. డిసెంబరు 5 నుంచి జనవరి 2 వరకు అయిదు ట్రిప్పులు చొప్పున నడుస్తుంది. 07027, 07028 చర్లపల్లి - బ్రాహ్మపూర్ ప్రత్యేక రైలు అప్ అండ్ డౌన్‌లో 18 సర్వీసులు నడుస్తాయి. 07035, 07036 చర్లపల్లి - అనకాపల్లి అప్ అండ్ డౌన్ 14 సర్వీసులు నడుస్తాయి. 07651, 07652 జల్నా - చాప్రా ప్రత్యేక రైలు అప్ అండ్ డౌన్ 10 సర్వీసులు నడుస్తుంది. 07035, 07036 హైదరాబాద్ - అనకాపల్లి రైలును ఇక పై హైదరాబాద్ - చర్లపల్లి పేరిట నిర్వహిస్తారు.

# లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలి

● రైతు, కార్మిక, ప్రజా సంఘాల నేతలు

**ధర్నాచౌక్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని పలువురు వక్తలు ధ్వజమెత్తారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లేబర్‌కోడ్స్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన రైతు, కార్మిక హక్కులను రక్షించుకునేందుకు దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ రైతు, కార్మికసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నాచౌక్‌లో బుధవారం ధర్నా జరిగింది. తొలుత ఏలూరు లాకుల సెంటర్ నుంచి ధర్నాచౌక్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన నూతన విత్తన చట్టం ముసాయిదా, నూతన మార్కెట్ విధానం రైతుల పాలిట ఉరితాళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల చట్టాలను తక్షణమే రద్దుచేసి రైతు, కార్మిక అనుకూల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ధర్నాలో పాల్గొన్న రైతు, కార్మిక, ప్రజా సంఘాల నేతలు

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రైతు, కార్మిక, ప్రజా సంఘాల నేతలు వై కేశవరావు, దడాల సుబ్బరావు, యలమందారవు, ఎం సాంబయ్య, ఎన్‌సీహెచ్ శ్రీనివాస్, ఏవీ నాగేశ్వరరావు, మరీదు ప్రసాదరావు పాల్గొన్నారు.



బ్యాంకులో జరిగిన అగ్ని ప్రమాదానికి కాలిపోయిన కంప్యూటర్లు

# యూనియన్ బ్యాంకులో అగ్నిప్రమాదం

● స్పందించిన అగ్నిమాపక శాఖ అధికారులు

● కంప్యూటర్లు, ఫర్నీచర్ దగ్ధం

● రికార్డులన్నీ సురక్షితం: రామలింగారెడ్డి

**గుడివాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** స్థానిక బైపాస్‌రోడ్డులోని వలివర్తిపాడు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. బ్యాంకు కార్యాలయం నుంచి పొగలు వస్తుండటంతో స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారమందించారు. హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది బ్యాంకు అద్దాలను పగలగొట్టి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో కంప్యూటర్లు, ఫర్నీచర్ దగ్ధమయ్యాయి. అగ్నిమాపక శాఖ అధికారులు సకాలంలో స్పందించడంతో భారీ నష్టం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ రామలింగారెడ్డి తెలిపారు.

### రికార్డులన్నీ సురక్షితం

ఈ ప్రమాదం గురించి విషయం తెలుసుకున్న బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ కొవ్వూరి ఉమారామలింగారెడ్డి బ్యాంకును పరిశీలించారు. బుధవారం అగ్ని ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్యాంకులో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు వ్యాపించాయని, ఖాతాదారులు కంగారును పడాల్సిన అవసరం లేదన్నారు. బ్యాంకులో పొగ వ్యాపించడంతో కంప్యూటర్లు, ఫర్నీచర్ పాడయ్యాయని, రికార్డులు, డాక్యుమెంట్లు, లాకర్లలోని వస్తువులన్నీ భద్రంగా ఉన్నాయన్నారు. 4రోజుల్లో బ్యాంకు సేవలు అందుబాటులోకి తెస్తామని, పట్టణంలోని ఇతర శాఖల్లో ఖాతాదారులు సేవలు పొందవచ్చునని రామలింగారెడ్డి కోరారు.

## ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టాలి: సీపీఐ

**అమరావతి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):** పండుగల సీజన్‌లో ప్రైవేటు బస్సు ఆపరేటర్ల దోపిడీని, రవాణా శాఖలో అవినీతిని అరికట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రానున్న క్రిస్మస్, సంక్రాంతి పండుగలను దృష్టిలో పెట్టుకుని ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన లేఖ రాశారు. ప్రాంతాలను బట్టి బస్సు చార్జీలను రూ.3 వేల నుంచి రూ.7 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ బస్సులు ఫిట్నెస్, భద్రతా ప్రమాణాలు పాటించనప్పటికీ రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రవాణాశాఖలో అవినీతే ప్రైవేటు బస్సు ఆపరేటర్ల దోపిడీకి అవకాశంగా మారిందన్నారు.

# గుడివాడ - పామర్రు



**బ్రాయిలర్ ధరలు**



| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 122, 131, 142 |
| చికెన్ విత్ స్కిన్ | 232 |
| చికెన్ స్కిన్‌లెస్ | 242 |

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 660

## బాలాత్రిపుర సుందరీదేవి ఆలయంలో మంత్రి పూజలు

కూచిపూడి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కారకంపాడులో నిర్మిస్తున్న బాలాత్రిపుర సుందరీదేవి సమేత శ్రీముఖ లింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ప్రథమ సింహద్వారం పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర గృహనిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారథి తల్లి సామ్రాజ్యం, సోదరుడు కొలుసు కృష్ణకాంత్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాదాయ నిర్మాణ కమిటీ సభ్యులు మాగంటి పరమేశ్వరరావు, సర్పంచ్ నాగనబోయిన సునీల్, డొక్కు వెంకట్ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పార్థసారథి



స్కానింగ్ సెంటర్ సిబ్బందితో మాట్లాడుతున్న యుగంధర్

## స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ రద్దు

గుడివాడ, నవంబరు26(ఆంధ్రజ్యోతి) : గుడివాడలోని ఓ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినట్లు, మరో సెంటర్‌లోని స్కానింగ్ గదిని సీజ్ చేసినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ తెలిపారు. బుధవారం పీఎస్‌సీపీ అండ్ డీటీ యాక్టు అప్రోపరేట్ అథారిటీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు, నాలుగు స్కానింగ్ సెంటర్‌లను తనిఖీలు చేశారు. గుర్తించిన లోపాలను సరిచేసుకోవాలని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను హెచ్చరించారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు ఫారం ఎఫ్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించాలని, నివేదికను డీఎంహెచ్‌వోకు సమర్పిస్తామని ఆయన తెలిపారు.



కబడ్డీ జట్టుకు ఎంపికైన విద్యార్థితో ప్రిన్సిపాల్, పీఈటీలు

## కబడ్డీ రాష్ట్ర జట్టుకు విద్యార్థి ఎంపిక

గుడ్లవల్లేరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వంగలపాటి పీటర్సన్ ఆంధ్రప్రదేశ్ కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ కేంజుమన్ తెలిపారు. ఇటీవల గుడివాడలో నిర్వహించిన డివిజన్ స్థాయిలో ఆడి కృష్ణాజిల్లా కబడ్డీ టీమ్‌కు ఎంపికై అక్కడి నుంచి గుడూరులో శిక్షణ పొంది మచిలీపట్నంలో నిర్వహించిన అంతర్‌జిల్లాల కబడ్డీ టోర్నమెంట్‌కు జిల్లా తరపున కెప్టెన్‌గా తన ప్రతిభను కనబరిచిన పీటర్సన్ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడని ఆయన తెలిపారు. పీటర్సన్‌ను, అతనికి తర్ఫీదు ఇచ్చిన పీఈటీ భూపాల్ రెడ్డి, రాధలను పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్ నారాయణ శ్రీనివాసమూర్తిలు అభినందించారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దాం

**• మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్**



మున్సిపల్ కార్యాలయంలో..

గుడివాడ, నవంబరు26(ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి సమష్టిగా కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఏసుబాబు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఏఎస్ఆర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మ జ, అధ్యాపకులు ఎన్.నాగలక్ష్మి, ఎ.సునీత పాల్గొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంగా సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిరణ్ పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు** : పెంజంద్ర జిల్లాపరిషత్ పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడ్లవల్లేరులోని ప్రధాన కూడలిలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు లింగం జాన్ బెన్నీ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పెంజంద్ర జిల్లాపరిషత్ హైస్కూల్లో..

**గుడివాడ రూరల్** : భారత దేశంలో రాజ్యాంగాన్ని అత్యంత ధృఢంగా నిర్మించిన ఘనత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌దేనని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో విష్ణుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**పామర్రు:** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పామర్రులో బుధవారం వివిధ రాజకీయపార్టీలు, ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలేసి అధికారులు పలుపార్టీనేతలు నివాళులర్పించారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో గల అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ , జనసేన నేతలు పూలమాలలేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో టి.మారుతిరావు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.



మండల పరిషత్ కార్యాలయం వద్ద ..

**కూచిపూడి** : మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ మస్తాన్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ మండవ రత్నగిరిరావు, ఆర్ఐ విజయదుర్గ, సిబ్బంది పాల్గొన్నారు.

**తోట్లవల్లూరు** : పెనమకూరు జడ్పీ హైస్కూల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఉపాధ్యాయులు వై. సురేష్, ఎన్. అరుణ, ఝాన్సీ పాల్గొన్నారు.



మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో..



మాక్ అసెంబ్లీలో మాట్లాడుతున్న విద్యార్థి బాలాజీ

### మాక్ అసెంబ్లీలో విద్యార్థి ప్రతిభ

**తోట్లవల్లూరు** : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో బుధవారం శాసనసభ ఆవరణలో నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి వీరంకి వెంకట బాలాజీ పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయుడు ఫణి రాజమోహన్ తెలిపారు. మాక్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మొదటి బిల్లులో సోషల్ మీడియా నియంత్రణ చట్టాన్ని రూలింగ్ పార్టీ ఎమ్మెల్యే 1గా వ్యాఖ్యానించి బలపరచటం, ఈ బిల్లు అత్యధిక మెజార్టీతో ఆమోదం పొందిందన్నారు. అలాగే 10వతరగతి విద్యార్థిని పాముల హిమబిందు పామర్రు నియోజకవర్గంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో వివిధ పోటీల్లో గెలుపొంది కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారని ఫణి రాజమోహన్ తెలిపారు. తోట్లవల్లూరు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపటంపై ఎంఈవో-1 జి.వెంకటేశ్వరరావు, ఎంఈవో-2 సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పామర్రు ఐసీడీఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఇన్‌చార్జ్ సీడీపీవో బి.ఉషా మంగళవారం తెలిపారు. అరండల్‌పేట అంగన్వాడీ కేంద్రంలో గల సహాయకురాలు పోస్టు (ఓసీ), చాట్లవానిపురం అంగన్వాడీ కేంద్రం-2 (ఎస్సీ) , కనుమూరులోని అంగన్వాడీ కేంద్రం (బీసీ. డీ) పెదమద్దాలి-2 (ఎస్సీ) రిజ్వరేషన్లలో కేటాయించిన కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహాయకురాళ్ల పోస్టులను భర్తీకోసం సంబంధిత ప్రాంతానికి చెందిన ఆసక్తి గల ఓసీ, బీసీ డీ , ఎస్సీ కేటగిరి అభ్యర్థులు వారి అర్హతలతో డిసెంబరు మూడో తేదిలోపు పామర్రు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సూపర్ వైజర్లు సత్యశ్రీ, విజయ కుమారిలను సంప్రదించాలన్నారు.

**గుడివాడ రూరల్** : గుడివాడ డివిజన్‌లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని హెల్పర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ సీడీపీవో పద్మావతి బుధవారం తెలిపారు. గుడివాడ టౌన్ లో ఒకటి, గుడ్లవల్లేరు మండలంలో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత ఉన్న వారు ఈ ఐదు పోస్టులను దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.



ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు

## నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలి

**• రైతు సంఘం నేతలు**

**కూచిపూడి** : నిబంధనలు సడలించి రంగు మారిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కోసూరు శివనాగేంద్రం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వారు పర్యటించి ధాన్యపు రాశులను, దెబ్బతిన్న ధాన్యాన్ని పరిశీలించారు. సంచుల కొరత కారణంగా రైతులు ధాన్యాన్ని నూర్చినప్పటికీ ధాన్యపు రాశులకు కాపలాగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. కాటా వేసిన ధాన్యం సైతం లారీలు సమయానికి రానందు వల్ల రైతులు పలు ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది, అధికారులు రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు శీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# నూరుశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యం

**• పి.వి.జె. రామారావు**

గుడివాడ, నవంబరు26(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె రామారావు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్‌పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో డివిజన్‌లోని ఎంఈవోలు, ప్రభుత్వ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశామన్నారు. ఉపాధ్యాయులు ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు డిసెంబరు 13వ తేదీన నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో ఏడు మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఈవో రామారావు

# ఆర్‌డీవో కార్యాలయంలో రికార్డుల పరిశీలన

గుడివాడ, నవంబరు26(ఆంధ్రజ్యోతి) : ఆర్‌డీవో కార్యాలయంలో బుధవారం కలెక్టర్ డి.కె బాలాజీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలో ఖాళీ పోస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్లు రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, భూసేకరణ, భూఆక్రమణ యాక్టు, ఆర్‌వోఆర్, గృహ స్థలాలు తదితర రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆర్‌డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, ఏవో బాలాజీ, పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు** : రహదారులపై ఆరబెట్టిన వరి రాశులను కలెక్టర్ డీకే.బాలాజీ బుధవారం పరిశీలించారు. వేమవరంలోని పెడన-గుడివాడ ప్రధాన రహదారిపై రైతు అబ్దుల్ సలామ్ తన 1.50 ఎకరాల్లో పండించిన వరిని కోసి రహదారిపై ఆరబెట్టుకొన్నాడు. ఈ క్రమంలో గుడివాడ వైపు వెళుతున్న కలెక్టర్ బాలాజీ ఆరబెట్టిన వరిని చూసి ఆగి రైతుతో మాట్లాడారు. పలు వివరాలు అడిగి తెలుసుకొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

# రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయం

**• ఏవో బోలెం అనంతలక్ష్మి**

గుడివాడ రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని మండల వ్యవసాయాధికారిణి బోలెం అనంతలక్ష్మి అన్నారు. బుధవారం బేతవోలులో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి రైతూ ప్రభుత్వం ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తుందో తెలుసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయ శాఖాధికారులు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. గుడివాడ మండలంలోని రైతులందరూ వాతావరణ పరిస్థితులు గమనించి వరి కోతలు కోసుకోవాలన్నారు.



జనార్దనపురంలో రైతులకు కరపత్రాలు అందజేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

**నందివాడ:** అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని ఫిషర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. జనార్దనపురం సచివాలయంలో ఫిషర్ డిపార్ట్‌మెంట్ అధికారుల పనితీరును బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నా మీ కోసం కార్యక్రమం మండలంలోని అధికారులు సక్రమంగా నిర్వహించాలన్నారు. రైతన్నా మీకోసం కరపత్రాలను అధికారులు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఫిషర్ అధికారి జూమైమ, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, అగ్రికల్చర్ అధికారి భాను ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏవో అనంతలక్ష్మి

## ముమ్మరంగా వాహన తనిఖీలు

గుడివాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడ్‌మెన్‌పేట, బాపూజీనగర్ ప్రాంతాల్లో బుధవారం టూటౌన్ సీఐ జె.ఆర్.కె హనీష్ వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారుల నుంచి సీబుక్, ఇన్సూరెన్స్ పత్రాలు, పొల్యూషన్ డాక్యుమెంట్‌లు పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమావేశం నేడు

**గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరు మండల సమావేశాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు కొడాలి సురేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్నామని ఎంపీడీవో ఇమ్రాన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఖోఖో పోటీలకు నిహారిక

తోట్లవల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరుకు చెందిన నెక్కలపూడి నిహారిక అండర్-17 జాతీయస్థాయి ఖోఖో పోటీలకు అర్హత సాధించినట్టు కుటుంబసభ్యులు నెక్కలపూడి మురళీ తెలిపారు. విజయనగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొన్న నిహారిక మంచి ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 5వ తేదీన గుడివాడలో నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో అక్కా చెల్లెళ్లు నెక్కలపూడి నిహారిక, నెక్కలపూడి భాందవిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై విజయనగరంలో పాల్గొన్నారని, అక్కడ నిహారిక జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని మురళీ తెలిపారు.



నెక్కలపూడి నిహారిక



పీహెచ్‌సీని సందర్శించిన అదనపు ఆరోగ్య సంచాలకులు అనిల్ కుమార్

## పీహెచ్‌సీ సందర్శన

**పెదపారుపూడి** : వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు ఆరోగ్య సంచాలకులు (ఏడీ) డాక్టర్ కేవీఎన్.ఎస్.అనిల్‌కుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని అన్ని విభాగాలు పరిశీలించి రోగులకు, గర్భిణులకు అందిస్తున్న సేవలను గూర్చి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి, పీహెచ్‌సీలో కాన్పుల సంఖ్యను మెరుగుపర్చాలని డాక్టర్ ఏ.దివ్యకృష్ణలను ఆదేశించారు. గోపాలకృష్ణ, వి.ఆనంద్ పాల్గొన్నారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవాలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పర్నాసలోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి తిరు కల్యాణ ఉత్సవాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం తిలకించారు. షష్ఠి ఉత్సవాలకు భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి కల్యాణ ఉత్సవాన్ని వేదపండితులు, అర్చకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మందికి అన్నసమారాధన చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు స్వామిని దర్శించుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు వాసే మురళీ, ఆలయ భక్తబృందం, చెరుకూరి జగన్మోహనరావు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, చీకటి శేషగిరి, గుడివాడ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుబ్బారావు, కర్రే వెంకటగిరి, రషీద్ బేగ్, కట్టా సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, వెంకటేశ్వరరావు, గొర్ల ప్రసాద్, పట్టం అంజయ్య, గోళ్ల సుబ్బారావు,శ్రీనివాసరావు, బచ్చుల శివ, మాజీ సర్పంచ్ వీరబసవయ్య, పాల్గొన్నారు.

**గుడివాడ** : స్థానిక గౌరీశంకరస్వామి దేవస్థాన ఉపాలయమైన శ్రీవల్లీ దేవసేన సమేత అనంత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామికి శైవ ఆగమనశాస్త్రం ప్రకారం వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. విఘ్నేశ్వరపూజతో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను ప్రారంభించారు. స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అష్టోత్తర శత కలశములతో క్షీరాభిషేకాలు నిర్వహించారు. దేవస్థాన ఈవో కందుల వేణుగోపాలరావు, ధర్మకర్తల కమిటీ చైర్మన్ నెరుసు సుభాష్‌చంద్రబోసు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల నాగేశ్వర స్వామి దేవస్థానంలో షష్ఠి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

**పామర్రు:** పామర్రులో వేంచేసి యున్న పలు దేవాలయాల్లో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలు బుధవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక అయప్పసన్నిదానంలో గల జంట నాగుల విగ్రహాలకు భక్తులచేత ప్రత్యేక అర్చనలు, పంచామృతాఅభిషేకాలను ఆలయ అర్చకుడు బోతనబోట్ల పవన్ జరిపించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. నిమ్మలూరు, కోమరవోలు, జుజ్జువరం గ్రామాల్లో వేంచేసి యున్న నాగేంద్ర స్వామి ఆలయాల్లోని పుట్టల వద్ద షష్ఠీవేడుకలు ఘనంగా నిర్వహించి నిర్వహకులు పలు చోట్ల అన్నసమారాధన చేశారు. జుజ్జువరంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే హజరయ్యారు. తొలుత గ్రామంలో నూతనంగా నిర్మితమైన సీసీ రోడ్డును కూమార్‌రాజా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేని గ్రామస్థులు, ఆలయ నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ జన్ను శోభన్‌బాబు, కూటమిశ్రేణులు పాల్గొన్నారు.

**బ్రాయిలర్ ధరలు**



| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 122, 131, 142 |
| చికెన్ విత్ స్కిన్ | 232 |
| చికెన్ స్కిన్‌లెస్ | 242 |

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 660

## రేపు పర్రచివరలో ఉచిత మెగా వైద్యశిబిరం

అవనిగడ్డ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): దివిసీమకు చెందిన పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్ర రావు 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పర్రచివరలో బొండాడ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీలిమ ఆధ్వర్యంలో తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ సౌజన్యంతో ఈనెల 28న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి వంగర శేషగిరిరావు తెలిపారు. అవనిగడ్డ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఉచిత మెగా వైద్యశిబిరం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. శిబిరంలో గుండె, మూత్రపిండాలు, నరాలు, ఎముకలు, చిన్న పిల్లల సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.






మచిలీపట్నంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, పెడనలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మోపిదేవి హైస్కూల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వాడవాడలా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. టీడీపీ మచిలీపట్నం అసెంబ్లీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ నివాళులర్పించారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుమ్మడి విద్యాసాగర్, మచిలీపట్నం అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు దిలీప్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ హసీంబేగ్, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు చీలి సుమన్, ఎస్సీ సెల్ నాయకులు చిట్టూరి యువరాజ్, బురఖా బాలాజీ, లింగం విజయ్, మోషే, కాకి వసంతకుమారి పాల్గొన్నారు. లక్ష్మీ టాకీసుసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, సలహాదారుడు కర్రె సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు మద్దాల కృష్ణకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొసనం క్రాంతికుమార్, కొంద్రు రాజు, ఏలేటి హనుమంతరావు, మచిలీపట్నం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు వంపుగడల చౌదరి, జనసేన నాయకులు బండి కరుణాకర్, ఎస్సీ నాయకుడు తాతయ్య నివాళులర్పించారు. సర్కారుతోటలో రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ దాసరి విజయశేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహానికి రామగాని రత్నారావు, ఉయ్యూరు వరప్రసాద్, రామగాని లోకేష్, అడపాల సత్యనారాయణ నివాళులర్పించారు. 45వ డివిజన్ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి సచివాలయ అడ్మిన్ షేక్ అల్లాభక్షు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్, నాయకులు బత్తిన అగస్త్యేశ్వరరావు, గంజాల ప్రసాద్ నివాళులర్పించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహానికి రెక్టార్ ఎం.వి.బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఉష, కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి గోవాడ వీర్రాజు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, ఎం. శ్రావణి, సల్మా, శాంతికృప, దుర్గాప్రసాద్, రవి, శేషారెడ్డి నివాళులర్పించారు.

### పెడన నియోజకవర్గంలో..

**పెడన:** పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ పార్కులో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. టీడీపీ దళిత విభాగ నాయకుడు కమ్మగంటి బాబు, యక్కల శ్యామలయ్య, వహబ్‌ఖాన్, రహమాన్ బేగ్, పరసా సూర్యనారాయణ, ఖుర్షిద్ బేగం, అబ్దుల్ ఖదీర్, సేనాపతి అజయ్, ఎలిగట్ల ప్రసాద్, గుజరాల్ పాల్గొన్నారు. కాగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించారు.

**గూడూరు:** గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి సర్పంచ్ లింగం సులోచనరాణి, లింగం విజయ కుమార్ నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి టి.వి.భాస్కరరావు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బంటుమిల్లి:** లక్ష్మీపురం సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు నివాళులు అర్పించారు. భూపతి రమేష్, పాలడుగు బాబురావు, చింతల దానియేల్, ఒడుగు చిన్నారిబాబు, బాలస్వామి, గొల్లా నవీన్, దాసరి రవి కుమార్, సాంబశివరావు, అర్జా రాంకీ, ఆనంద్, రాజీవ్, కిషోర్, విక్టర్‌బాబు, అనీల్ పాల్గొన్నారు.

### అవనిగడ్డ నియోజకవర్గంలో..

**మోపిదేవి:** మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని తెలియజేసే ప్రతిజ్ఞను విద్యార్థులతో కలిసి చేశారు. ఎంఈవో ఏవీ రమణ, ప్రధానోపాధ్యాయురాలు జయంతి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సాయిబాబు, ఎంపీడీవో స్వర్ణభారతి, తహసీల్దార్ హరనాథ్, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, జనసేన మండల అధ్యక్షుడు పూడషపు రత్నగోపాల్, పీఏసీఎస్ అధ్యక్షులు బల్లా సీతారామ ప్రసాద్ పాల్గొన్నారు.

**అవనిగడ్డ:** నేరేళ్లపాలెం బస్‌స్టాప్ వద్ద బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు టీడీపీ నియోజకవర్గ నాయకులు నివాళులర్పించారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు మండలి రామ్మోహనరావు, పరుచూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, దాసినేని శ్రీనివాసరావు, కోట సాయి, బందెల చంద్రశేఖర్, నలుకుర్తి వెంకట్రావు, జైపాల్, బందెల రాజమోహనరావు, కైతేపల్లి బుజ్జిబాబు, అనపర్తి అంబేడ్కర్ పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులుగా విద్యార్థులు జీఎస్టీ సంస్కరణపై చర్చ నిర్వహించారు. కరస్పాండెంట్ మోళి థామస్ తెలిపారు. ప్రిన్సిపల్ లూర్ధు మేరీ, ప్రిన్సిపల్ మోళి మ్యాథ్యు తదితరులు పాల్గొన్నారు.



బంటుమిల్లిలో..



కృష్ణా యూనివర్సిటీలో..



అవనిగడ్డ సెయింట్ ఆన్స్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

**అవనిగడ్డ రూరల్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుంగల సుమతిదేవి, ఎంపీడీవో మరియ కుమారి ఆధ్వర్యంలో రాజ్యాంగ అమలు దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఆర్ఐ బాలాజీ, ఎలక్షన్ డీటీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పులిగడ్డ గురుకుల విద్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కనపర్తి జాన్, పీఈటీ గుంటూరు జాన్ నివాళులర్పించారు. పులిగడ్డ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

**నాగాయలంక:** బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని దళిత సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు. తానంకి పోతురాజు, మంచాల తిరుపతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**చల్లపల్లి:** నారాయణరావు నగర్‌లోని మోడల్ పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, హెచ్‌ఎం కైతేపల్లి దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న పాల్గొన్నారు. జనసేన ముఖ్యనేత అనుముకొండ పూర్ణచంద్రశేఖరరావు(ప్రెస్ పూర్ణ) బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని పాఠశాలలో బహూకరించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, స్టేషనరీని పంపిణీ చేశారు.

**ఘంటసాల:** ఘంటసాలపాలెంలోని చిన్నదళితవాడలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ బి.విజయప్రసాద్ నివాళులర్పించారు. సర్పంచ్ దోనె రజని, దోనె వెంకటేశ్వరరావు, మద్దాల వీరాస్వామి, వీఆర్వో శ్రీనివాస్, చిన్నదళితవాడ గ్రామస్థులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన



మోపిదేవిలో జాతీయ రహదారి వెంబడి ధాన్యం ఆరబెడుతున్న రైతులు

మోపిదేవి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈనెల 29 నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు తుఫాన్, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు వస్తుండటంతో వరి కోతలు, నూర్పిడి చేసిన రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. మోపిదేవి, పెదప్రోలు, వెంకటాపురం, పెదకళ్లేపల్లి, శివరామపురం గ్రామాల్లో వరి కోతలు యంత్రాల ద్వారా నూర్పిడి ముమ్మరంగా సాగుతున్నాయి. రహదారుల వెంబడి ధాన్యం రాశులు గుట్టలుగా కనిపిస్తున్నాయి. 17 శాతం ధాన్యం తేమ శాతం నిబంధనలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించి మబ్బులు కమ్ముకుంటున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేసిన ధాన్యం ఎండబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నాలుగు రోజుల క్రితం నూర్పిడి చేసిన ధాన్యం 19 నుంచి 20 తేమశాతం ఉండడంతో ధర తక్కువ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారని రైతులు తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం నిబంధనలు సడలించి నూర్పిడి చేసిన ధాన్యాన్ని వెంటనే గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ధాన్యం మొత్తాన్ని మిల్లులకు చేర్చాలి

● సహకార సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నాగాయలంక, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం మొత్తాన్ని మిల్లులకు చేర్చాలని సహకార సంఘాల ప్రతినిధులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించే నాగాయలంక పీఏసీఎస్ నూతన కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్‌తో కలసి ఎమ్మెల్యే భూమి పూజ చేసి మాట్లాడారు. బ్యాంకు పరిధిలో సహకార సంఘాలను ప్రక్షాళన చేసి బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నట్లు కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, జిల్లా సీఈవో ఎ.శ్యామ్‌కుమార్, చింతలపూడి మధు పాల్గొన్నారు.

### పంచాయతీ భవనానికి శంకుస్థాపన

వక్కపట్లవారిపాలెంలో రూ.32 లక్షలతో నిర్మించే పంచాయతీ భవనానికి సర్పంచ్ అంబటి శ్యామ్‌ప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేశారు. అంబటి అచ్చమ్మ వితరణ చేసిన 7 సెంట్లలో గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమిపూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంబటి శ్రీహరి ప్రసాద్, డీసీ ఛైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, ఉపసర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు, తహసీల్దార్ వీరాంజనేయప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చుక్కల భూములకు పట్టాలివ్వించండి



కలెక్టర్ బాలాజీతో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్

మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ బాలాజీని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ కోరారు. బుధవారం కలెక్టర్‌ను ఆయన కలిసి 22ఏ భూముల సమస్య తీవ్రతను వివరించారు. జిల్లాలో 50 ఏళ్లుగా ఈ సమస్యను రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. విభజన అనంతరం జిల్లాలో 18 వేల మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. 12వేల ఎకరాలు పాస్ పుస్తకాలను రద్దు చేశారన్నారు. దీంతో రైతులు భూముల రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిలిచిపోయాయన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. పెడన నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులు దాళ్వా పంటకు సాగునీరివ్వాలని కోరుతున్నారన్నారు.

## ప్రజాదర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం

అవనిగడ్డ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన 23 అర్జీలు సమర్పించారు. అర్జీలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సాయిబాబు పరిశీలించి, పరిష్కారాలపై అధికారులతో చర్చించారు. ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్రెయినేజీ శాఖల డీఈలు, ఏఈలు, కార్యదర్శి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో కొనసాగుతున్న విచారణ

మోపిదేవి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నాడు - నేడు నిధుల గోల్‌మాల్‌పై రెండో రోజూ అధికారులు విచారణ కొనసాగించారు. నాడు - నేడు ఏఈ రాంబాబు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫణికుమార్‌లు ఇప్పటి వరకు పూర్తి చేసిన పనుల వివరాలు నమోదు చేసుకున్నారు. ఫేజ్-2 నాడు- నేడులో చేపట్టిన పనులు, మెటీరియల్ వివరాలను నమోదు చేసుకున్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు, అగ్నికుల క్షత్రియ సంఘం రాష్ట్ర ప్రతినిధి కోలా బాలాజీ వర్మ, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు విచ్చేసి విచారణ జరుగుతున్న తీరును పరిశీలించారు. నాడు - నేడు పథకంలో ఏ పని చేయాలన్నా పేరెంట్స్ కమిటీ తీర్మానం ఉండాలన్నారు. కమిటీ దృష్టికి తీసుకురాకుండా ఉపాధ్యాయులు వారికి ఇష్టమొచ్చినట్లు చేశారని, నగదు చెల్లింపు సమయంలో కమిటీ సభ్యుల సంతకాలు, ఆమోదం లేకుండానే వారి కి అనుకూలమైన వారి పేర్లతో చెక్కులు రాసి నిధులు డ్రా చేసినట్లు బాలాజీ వర్మ తెలిపారు. ఉన్నతాధికారులు లోతైన విచారణ నిర్వహించాల్సిందిగా కోరారు.

## రీ సర్వేపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

నాగాయలంక, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగాయలంక రెవెన్యూ పరిధిలో 3119.94 గ్రామ విస్తీర్ణం ఉండగా, 3132.306 విస్తీర్ణం వచ్చిందని తహసీల్దార్ వీరాంజనేయప్రసాద్ తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే సరి చేస్తామని తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో రీ సర్వే చేసిన ముసాయిదా జాబితాను భూ హక్కుదారులకు అధికారులు చదివి వినిపించారు. సర్పంచ్ కైతేపల్లి అంకాలు, కార్యదర్శి పవన్‌కుమార్, రీ సర్వే అధికారి శ్రీనివాసరావు, సర్వేయర్ సుధీర్, వీఆర్వోలు పద్యాల కనకదుర్గ, బి.లింగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలంటూ బుధవారం కార్మిక సంఘాల నాయకులు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నేతలు బి.సుబ్రహ్మణ్యం, సీహెచ్ జయరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు జమలయ్య, అంగన్వాడీ వర్కర్ల సంఘ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి, కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ మతీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. నాగేశ్వరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శీలం నారాయణరావు పాల్గొన్నారు.

## ముంజులూరులో రైతన్నా..మీకోసం

బంటుమిల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతును రాజుగా చూడాలనే ధ్యేయంతోనే రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం ముంజులూరులో రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు ఆధ్వర్యంలో రైతులను ఆయన కలిశారు. వ్యవసాయంలో రాబడి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రభుత్వం సూచించిన పంచ సూత్రాలను వివరించారు. కూటమి నాయకులు అంగర రంగనాథ్, బొర్రా కాశీ, ఏడీఏ రమాదేవి పాల్గొన్నారు.

## 4 నుంచి పైడమ్మ జాతర

పెడన, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 4 నుంచి 14 వరకు జరగనున్న పైడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల ప్రచార పోస్టర్‌ను దేవస్థానం ప్రాంగణంలో ట్రస్టు బోర్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. ఈవో జి.వి.కృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందనరావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

### వేలం ద్వారా ఆలయానికి రూ.19 లక్షల 17 వేల ఆదాయం

పైడమ్మ జాతర ఉత్సవాలలో వివిధ హక్కులు పొందేందుకు బుధవారం నిర్వహించిన వేలం ద్వారా దేవస్థానానికి రూ. 19 లక్షల 17వేల ఆదాయం సమకూరింది. ఆలయ ఈవో జి.వి. కృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందనరావు, పర్యవేక్షణాధికారి టి.వి.ఎస్.ఎస్. ప్రసాదరావు, ట్రస్టు బోర్డు సభ్యుల సమక్షంలో ఈ వేలం పాటలు జరిగాయి.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

చల్లపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మొవ్వ ఐసీడీఎస్ పరిధిలోని చల్లపల్లిలో 12వ అంగన్వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న సహాయకురాలు(ఆయా) పోస్టుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మొవ్వ ఐసీడీఎస్ సీడీపీవో ఎస్.ప్రసన్న విశ్వనాథ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికులైన వివాహిత మహిళలే దరఖాస్తు చేసుకోవాలని, ఆరు నెలలు దాటని నివాస ధ్రువపత్రము(డోర్ నెంబరుతో సహా) నకలు జతపరచాలని తెలిపారు. 2025 జూలై ఒకటవ తేదీనాటికి 21 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని, పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. పూర్తిచేసిన దరఖాస్తులను డిసెంబరు 3వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు మొవ్వ ఐసీడీఎస్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

**బంటుమిల్లి:** ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్త, సహాయక కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సీడీపీవో సముద్రవేణి ఒక ప్రకటనలో తెలిపారు.'అర్తమూరు-1 అంగన్వాడీ సహాయకురాలు ఓసీ, చినతుమ్మిడి అంగన్వాడీ సహాయకురాలు బీసీ-డీ, కృత్తివెన్ను అంగన్వాడీ కార్యకర్త ఎస్సీ, లక్ష్మీపురం లాకు, చినపల్లెపాలెం, మాట్లం ఎస్ నగర్‌లో అంగన్వాడీ సహాయకురాలి పోస్టులను ఓసీ, ఏటిపవర్ అంగన్వాడీ సహాయకురాలి పోస్టును బీసీ ఏకు కేటాయించామని ఆమె తెలిపారు. పదవతరగతి పాసై 2025 జూలై 1 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్ల లోపు ఉండాలని, ఎస్సీ ఎస్టీ, బీసీలు కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు జతపరచాలని, ధ్రువపత్రాలను గెజిటెడ్ ఆఫీసర్‌తో ఎటెస్ట్ చేసిన రెండు సెట్లు డిసెంబరు 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.

### జనసేన కార్యకర్త కుటుంబానికి
## బీమా నగదు అందజేత



మెండు వెంకటరమణ కుటుంబసభ్యులకు రూ.5 లక్షల చెక్కును అందజేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): చిన్నాపురం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మెండు వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ సభ్యత్వం ఉండడంతో ఆయన కుటుంబసభ్యులకు ప్రమాద బీమా రూ.5 లక్షల సొమ్మును డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అందజేశారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, నూకల సాయిగణేష్, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, పిచ్చేశ్వరరావు, నరేష్, నాంచారయ్య, రమణ, శివయ్య, ప్రసాద్, చంటి, రమేష్, మణిబాబు, ధర్మతేజ, సాయి, గల్లా తిమోతి పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్కేల ద్వారానే ధాన్యాన్ని విక్రయించాలి

ఘంటసాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతుసేవా కేంద్రాల ద్వారానే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని తహసీల్దార్ బి.విజయప్రసాద్ సూచించారు. ఘంటసాలపాలెంలో రహదారి పక్కనే ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించిన తహసీల్దార్ రైతులతో మాట్లాడారు. రైతు సేవా కేంద్రాల్లో నిర్ణయించిన తేమ శాతం ద్వారానే ధాన్యాన్ని తీసుకుంటారని, దళారులను నమ్మవద్దని తెలిపారు. గోనె సంచులు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో సూచించిన తేమశాతాన్ని మిల్లర్లు వ్యతిరేకిస్తున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా, అలాంటి సమస్య ఉంటే తెలియజేయాలని సూచించారు. వీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీపీఎస్ సద్వినియోగం చేసుకోవాలి

పెడన, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన, ఆమోదించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవనాలను భవనాల క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్)కింద క్రమబద్ధీకరించుకోవాలని బుధవారం ఇన్‌చార్జి కమిషనర్ రామాంజనేయులు తెలిపారు. తన చాంబర్‌లో ప్లానింగ్ సెక్రటరీలు, ఎస్టీపీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. క్రమబద్ధీకరణకు దరఖాస్తుతో పాటు రూ. 10వేల రుసుము చెల్లించాలన్నారు. ప్లానింగ్ సెక్రటరీలు తమ సచివాలయాల పరిధిలోని ప్రతి భవన నిర్మాణాన్ని తనిఖీ చేసి జీవో నెంబరు 225 ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇంజనీర్ జి.వి.సుబ్బారావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పామర్తి జితేంద్ర, సతీష్‌లు పాల్గొన్నారు.

## 29న కౌన్సిల్ సమావేశం

పెడన, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరుగుతుందని ఇన్‌చార్జి కమిషనర్ కాగిత రామాంజనేయులు తెలిపారు. అజెండాలోని 22 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం



బందరు పురవీధుల్లో ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, భక్తులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా నగరంలోని ప్రధాన దేవాలయాల్లో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ దేసు నీరజ ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలు జరిగాయి. దేసు సుబ్రహ్మణ్యం, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, ఈవో సమ్మెట ఆంజనేయ స్వామి, లొల్లా కుటుంబశాస్త్రి పాల్గొన్నారు. గొడుగుపేట, మేకావారిపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో కల్యాణోత్సవాలు నిర్వహించారు. నగర వీధుల్లో స్వామి ఊరేగింపు జరిపారు. బుట్టాయిపేటలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామిని మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. పూజలు చేశారు. మహా గణపతి అర్చనల్లో మంత్రి పాల్గొన్నారు.

### ఘంటసాలలో షష్ఠి వేడుకలు

**ఘంటసాల:** సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆలయంలో షష్ఠి వేడుకలు నిర్వహించారు. ధర్మకర్తలు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి జగన్మోహనరావు, గొర్రెపాటి సురేంద్రల పర్యవేక్షణలో నాగ పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి మహిళలతో స్వామికి క్షీరాభిషేకంతో ఈ మహోత్సవాన్ని ప్రారంభించారు. పాపవినాశనం మురళీకృష్ణ భక్తసమాజం వారితో తాళం భజన పోటీలు, బోళ్లపాడుకు చెందిన భక్తసమాజంతో మురళీకోలాటం నిర్వహించారు.